WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 205 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | సోమవారం 21 జూలై 2025 | వెల : 2-00




## తప్పుడు ప్రచారం తగదు

- పాశ్చాత్య మీడియాకు కేంద్ర మంత్రి చురకలు
- విమాన ప్రమాదంపై తుది నివేదిక రాకుండానే వ్యాఖ్యలు చేయడం మంచి పని కాదు
- ఏఏఐబీపై నాకు నమ్మకం ఉంది. బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేయడంలో ఏఏఐబీ అసాధారణ ప్రతిభ చూపించింది
- దర్యాప్తుపై తుది నివేదిక రాకుండా ఎవరూ ఎలాంటి నిర్ధారణకు రావద్దు'

### ఇంటర్మీడియట్ విద్యార్థులకు

# తల్లికి వందనం నిధులు విడుదల



**స్వర్ణసాగరం అమరావతి**

కూటమి ప్రభుత్వం ఒక్కో పథకాన్ని అమలు చేసుకుంటూ ముందుకెళ్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్‌తోపాటు ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 9, 10 విద్యార్థులకు.. అలాగే ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం షెడ్యూల్డ్ క్యాస్ట్(ఎస్సీ) విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ పథకం ద్వారా 3.93 లక్షల మంది విద్యార్థులకు ఆర్థిక సహాయంలో 40 శాతం వాటాగా.. రూ.382.66 కోట్లను తల్లుల ఖాతాలకు చంద్రబాబు సర్కార్ జమ చేసింది. అలాగే 9, 10 తరగతుల ఎస్సీ డే- స్కాలర్ విద్యార్థులకు రూ.10,900 మొత్తాన్ని విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో జమ చేసింది. ఇక 9, 10 తరగతుల ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు రూ.8,800 నగదు మొత్తాన్ని ప్రతి విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాలో వేసింది. అదే విధంగా ఇంటర్మీడియట్ - మిగతా3లో



## ఎంపీ మిథున్‌రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్

- రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలింపు
- మద్యం కుంభకోణం కేసులో ఏ4గా వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి
- ఇప్పటివరకు అరెస్టైన నిందితులను తిరిగి ఆగస్టు 1న కోర్టులో ప్రవేశపెట్టనున్న సిట్
- 29 కారణాలను నివేదించిన సిట్



## 'ఆ టైమ్‌లో కిటికీలు తెరిచే ఉంచొచ్చు'

- విమాన ప్రయాణికులకు డీజీసీఏ వరం
- ల్యాండింగ్, టేకాఫ్ సమయంలో కిటికీలో నుంచి బయటకు చూడాలనే ప్రయాణికుల ఆశ నెరవేరనున్నది
- విమానాశ్రయాలలో గ్రౌండ్ లేదా ఏరియల్ ఫోటోగ్రఫీపై నిషేధం కొనసాగుతుంది

## నేను డీకే పేరు చెప్పాలా? మీరు నాకు సూచిస్తారా?

సీఎం సిద్ధరామయ్య అసహనం

### రాయలసీమ, కోస్తా జిల్లాల్లో

## మోస్తరు వర్షాలు

- గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు
- కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- రాయలసీమ, కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు



**స్వర్ణసాగరం అమరావతి**

పశ్చిమ మధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయవ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా, యానాం మీదుగా సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించింది. శనివారం నాడు తూర్పు-పశ్చిమ ద్రోణి, ఇవాళ దక్షిణ కర్ణాటక నుంచి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 5.8 - మిగతా3లో



### ఆదిత్య థాకరే, ఫడ్నవిస్ మంతనాలు

## ఊపందుకున్న ఊహాగానాలు

- తాజాగా ఉద్ధవ్ ఠాక్రే, సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ మళ్లీ కలుస్తారనే ఊహాగానాలకు తెర
- శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముంబైలోని ఓ హోటల్‌లో కలుసుకున్నట్టు సమాచారం

# ఇది పూర్తిగా అక్రమ కేసు

- ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి అరెస్ట్
- రాజకీయ కుట్రగా అభివర్ణించిన జగన్
- 'ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుని ఖండిస్తున్నాం
- ప్రజల తరపున పోరాడే వారి గొంతు మూయించే కార్యక్రమం తప్ప మరొకటి కాదు
- ప్రజలకు అండగా నిలిచేవారిని అణచివేస్తున్నారని ఆగ్రహం




**స్వర్ణసాగరం తాడేపల్లి**

వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుని పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఖండించారు. ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ అక్రమమన్నారు వైఎస్ జగన్. ఈ మేరకు ఆదివారం ( జులై20) వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుని ఖండిస్తున్నాం. ఇది పూర్తిగా అక్రమ కేసు. ప్రజల తరపున పోరాడే వారి గొంతు మూయించే కార్యక్రమం తప్ప మరొకటి కాదు . వరుసగా మూడు సార్లు ఎంపీగా ఎన్నికైన మిథున్ రెడ్డిని బలవంతపు వాంగ్మూలం ద్వారా తప్పుడు కేసులో ఇరికించారు. టీడీపీ ప్రభుత్వపు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవటానికే మిథున్‌ని అరెస్టు చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య. లేని లిక్కర్ స్కాంని ఉన్నట్టుగా చూపించి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ కేసు అంతా ప్రలోభాలు, బెదిరింపులు, థర్డ్ డిగ్రీ ద్వారా తప్పుడు వాంగ్మూలాలు తీసుకుని నడిపిస్తున్నదే. చంద్రబాబు తన హయాంలో చేసిన మద్యం కుంభకోణంలో బెయిల్ మీద ఉన్నారు. చంద్రబాబు తన 2014-19 కాలంలో మద్యం పాలసీలో అక్రమాలకు పాల్పడ్డారు. - మిగతా3లో

# వధూవరులు

- ఒకే యువతిని పెళ్లాడిన అన్నదమ్ములు!
- ప్రదీప్ నేగి ప్రభుత్వ ఉద్యోగి, విదేశాల్లో ఉద్యోగం చేస్తున్న తమ్ముడు కపిల్ నేగి
- హట్టి తెగలో కుటుంబాలు కలిసికట్టుగా ఉండేందుకే ఈ సంప్రదాయం
- హిమాచల్‌ప్రదేశ్‌లో దశాబ్దాలుగా పాటింపు



**స్వర్ణసాగరం న్యూఢిల్లీ**

ఇద్దరు అన్నదమ్ములు ఒకే యువతిని వివాహమాడారు...! అవును ఇది నిజమే.. అదేమిటి వారేమైనా చదువు సంధ్యలు లేనివారనుకుంటున్నారా? కానే కాదు.. చదువుకుని ఒకరు ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండగా.. మరొకరు విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నారు. మరి ఎందుకిలా..? హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో ఓ తెగ సంప్రదాయం ఇది. ఆ రాష్ట్రంలోని సిర్మార్ జిల్లా షిలాయి గ్రామంలో ఈ వివాహం జరిగింది. ఇక్కడ హట్టి తెగకు చెందిన ప్రదీప్ నేగి, కపిల్ నేగి అనే ఇద్దరు అన్నదమ్ములు కున్హాత్ గ్రామానికి చెందిన సునీత చౌహాన్ అనే యువతిని తమ తెగ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగిన వీరి వివాహ కార్యక్రమానికి వందలాది మంది హాజరయ్యారు. ప్రదీప్ హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వ శాఖలో పనిచేస్తుండగా, అతడి తమ్ముడు కపిల్ విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ వివాహం తమ ఇష్టపూర్వకంగానే చేసుకున్నామని ముగ్గురూ చెప్పడం విశేషం. వీరి వివాహానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా ప్రాచుర్యంలోకి వచ్చి చర్చకు దారితీసింది.ఇలా ఒకరు ఇద్దరిని వివాహం చేసుకోవడం భారత్‌లో చట్టవిరుద్ధం అయినా హిమాచల్‌ప్రదేశ్‌లో సిర్మార్ జిల్లాలోని పలు గ్రామాల్లో ఈ సంప్రదాయం కొనసాగుతూనే ఉంది. - మిగతా3లో

## జస్టిస్ యశ్వంత్ వర్మ తొలగింపునకు ముహూర్తం ఖరారు?



- సమావేశాల ప్రారంభానికి ఒక రోజు ముందే జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసన ద్వారా తొలగించే ప్రక్రియపై 100 మంది పార్లమెంట్ సభ్యులు సంతకాలు
- ఇంట్లో కాలిన నోట్ల కట్టలు.. విచారణకు సుప్రీం

# జస్టిస్ యశ్వంత్ వర్మ తొలగింపునకు ముహూర్తం ఖరారు?

**న్యూఢిల్లీ:** కాలిన నోట్ల కట్టల వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మకు పదవి నుంచి ఉద్వాసన పలికే సమయం ఆసన్నమైంది. రేపటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సమావేశాల ప్రారంభానికి ఒక రోజు ముందే జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసన ద్వారా తొలగించే ప్రక్రియపై 100 మంది పార్లమెంట్ సభ్యులు సంతకాలు పెట్టినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అధికారికంగా ప్రకటించారు.

**ఇంట్లో కాలిన నోట్ల కట్టలు.. విచారణకు సుప్రీం**

ఈ ఏడాది మార్చి నెలలో జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున కాలిన నోట్ల కట్టలు వెలుగులోకి వచ్చాయి. దీంతో జస్టిస్ వర్మపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే అంశంపై సుప్రీం కోర్టు త్రిసభ్య కమిటీతో విచారణ చేపట్టింది. ఈ విచారణలో కాలిన నోట్ల కట్టలు జస్టిస్ యశ్వంత్ వర్మవేనన్న సాక్షులు,ఆధారాలు వెలుగులోకి వచ్చాయి.

**అభిశంసన చర్యలు**

వీటిని పరిగణలోకి తీసుకున్న అత్యున్నత న్యాయస్థానం నియమించిన త్రిసభ్య కమిటీ సైతం జస్టిస్ వర్మను అభిశంసన ద్వారా తొలగించాలని సిఫారసు చేసింది. త్రిసభ్య కమిటీ నిర్ణయాన్ని తప్పుబట్టిన జస్టిస్‌వర్మ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కమిటీ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని అత్యున్నత న్యాయ స్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. అలాగే తనపై అభిశంసన చర్యలు ప్రారంభించాలంటూ అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా చేసిన సిఫార్సులను సైతం సవాలు చేశారు.

**త్రిసభ్య కమిటీ రిపోర్టుపై సవాలు**



నోట్ల కట్టల వ్యవహారంలో తన వాదన పూర్తిగా వినకుండానే నివేదిక రూపొందించారని అంతర్గత ఎంక్వైరీ కమిటీ తీరును ఆయన తప్పుపట్టారు. ఈ దర్యాప్తులో లోపాలు ఉన్నాయని స్పష్టం చేశారు. తనకు వ్యతిరేకంగా బలమైన సాక్ష్యాధారాలు కమిటీకి లభించలేదన్నారు.

**ఏకమైన అధికార,ప్రతి పక్షాలు**

తనను దోషిగా తేల్చాలన్న ముందస్తు వ్యూహంతోనే నివేదిక సిద్ధంగా చేశారని విమర్శించారు. తనపై దర్యాప్తు ప్రక్రియ మొత్తం రాజ్యాంగవిరుద్ధంగా సాగిందని, తన ప్రాథమిక హక్కులు ఉల్లంఘనకు గురయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. నివేదికపై తాను అధికారికంగా స్పందించకముందే దాన్ని మీడియాకు లీక్ చేశానని, తన ప్రతిష్టను దెబ్బతీయాలన్న కుట్ర జరిగిందని జస్టిస్ వర్మ మండిపడ్డారు. అందుకే ఈ నివేదికను రద్దు చేయాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయినప్పటికీ జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టేందుకు అధికార,ప్రతి పక్షాలు ఏకమయ్యాయి.

**అభిశంసన తీర్మానం ద్వారా**

భారత రాజ్యాంగం ప్రకారం.. అవినీతి ఆరోపణల ఆధారంగా రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా మాత్రమే సుప్రీంకోర్టు న్యాయమూర్తిని పదవి నుండి తొలగించవచ్చు.అటువంటి ఘటనల్లో అభిశంసన తీర్మానాన్ని రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యుల మద్దతు లేదంటే లోక్‌సభలో కనీసం 100 మంది సభ్యుల మద్దతు ఉంటేనే ఆమోదిస్తారు. ఈ తీర్మానాన్ని ఆమోదించడానికి సభలోని మూడింట రెండు వంతుల ఎంపీల మద్దతు అవసరం.

**మంత్రి కిరణ్ రిజిజు ఏమన్నారంటే?**

ఇప్పుడు ఇదే పద్దతిలో జస్టిస్ వర్మ తొలగింపునకు అధికార,ప్రతిపక్ష లోక్ సభ,రాజ్య సభ సభ్యులు సంతకాలు పెట్టారు. న్యాయవ్యవస్థలో అవినీతి అనేది చాలా సున్నితమైన విషయం. ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీలు ఐక్యంగా ఉన్నాయి. వర్షాకాల సమావేశంలో జస్టిస్ యశ్వంత్ వర్మపై ప్రభుత్వం అభిశంసన తీర్మానాన్ని ప్రవేశ పెట్టనున్నాం' అని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.

**అభిశంసన తీర్మానంలో అనూహ్య పరిణామం**

ఈ అభిశంసన తీర్మానంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. పార్లమెంటు సమావేశాల్లో బీజేపీ, కాంగ్రెస్‌లు పరస్పరం విభేదిస్తుంటాయి. కానీ న్యాయవ్యవస్థలో అవినీతి వంటి సున్నితమైన అంశంపై పార్టీలకు అతీతంగా స్పందించడం, ప్రజాస్వామ్యానికి మద్దతుగా నిలుస్తూ.. 100 మంది ఎంపీలు అభిశంసన తీర్మానంపై సంతకాలు చేయడం, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో సహా 35 మంది కాంగ్రెస్ ఎంపీలు సైతం సంతాలు చేసినట్లు సమాచారం.

# తప్పుడు ప్రచారం తగదు

**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనపై పాశ్చాత్య మీడియా కథనాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తప్పుపట్టారు. విమాన ప్రమాదంపై తుది నివేదిక రాకుండానే వ్యాఖ్యలు చేయడం మంచి పని కాదని సూచించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో హిండాన్ ఎయిర్‌పోర్ట్ నుంచి తొమ్మిది సిటీలకు ఇండిగో విమాన సర్వీసులను మంత్రి ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన తాజా వ్యాఖ్యలు చేశారు. 'ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనకు సంబంధించి తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఇప్పటికే పాశ్చాత్య మీడియా సంస్థలకు ఏఏఐబీ విజ్ఞప్తి చేసింది. అయినప్పటికీ స్వప్రయోజనాల కోసం తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు. ఏఏఐబీపై నాకు నమ్మకం ఉంది. బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేయడంలో ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అసాధారణ ప్రతిభ చూపించింది. దర్యాప్తుపై తుది నివేదిక రాకుండా ఎవరూ ఎలాంటి నిర్ధారణకు రావద్దు' అని మంత్రి పునరుద్ఘాటించారు. జూన్ 12న జరిగిన ఘోర దుర్ఘటనపై పైలట్ల తప్పిదమే ముఖ్య కారణమన్న విధంగా వెస్ట్రన్ మీడియా కథనాలు వెలువరించింది. రెండు ఇంజన్లకూ వెళ్లే ఇంధనాన్ని కంట్రోల్ చేసే స్విచ్‌లను కెప్టెన్ ఆపేసినట్టు ఒక యూఎస్ అధికారిని ఉటంకిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రచురించింది. అయితే, ఈ కథనాన్ని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్



బ్యూరో తోసిపుచ్చింది. అంతర్జాతీయ మీడియాకు చెందిన కొందరు ఎలాంటి నిర్ధారణ లేకుండానే బాధ్యత లేని కథనాలు ప్రచురిస్తున్నారని, దర్యాప్తు కొనసాగుతుండగా ఇలాంటి కథనాలను వ్యాప్తి చేయడం సరికాదని పేర్కొంది. తుది నివేదిక వచ్చేంత వరకూ మీడియా సంస్థలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసింది. బోయింగ్ 787-8 కుప్పకూలిన దుర్ఘటనలో విమానంలోని 241 మందితోపాటు కుప్పకూలిన ప్రదేశంలోని 19మంది మృతిచెందారు. భారతదేశ విమానయాన చరిత్రలోనే ఇది ఘోర దుర్ఘటనగా నిలిచింది.

# మళ్లీ మా నాన్నే సీఎం

**పాట్నా:** త్వరలో జరుగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని, తన తండ్రి నితీష్ కుమార్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ఆయన కుమారుడు నిషాంత్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రానికి, ప్రజలకు నితీష్ ఎంతో చేశారని, ప్రజలు ఎన్డీయేను గెలిపించి మరోసారి ప్రజాసేవ చేసే అవకాశం ఆయన కల్పిస్తారని పాట్నాలో ఆదివారంనాడు మీడియాతో మాట్లాడుతూ నిషాంత్ చెప్పారు. 'మళ్లీ మా నాన్నగారే సీఎం అవుతారు. ప్రభుత్వాన్ని ఎన్డీయే ఏర్పాటు చేస్తుంది. మేము గట్టి మెజారిటీతో గెలుస్తాం. గత 20 ఏళ్లుగా ఆయన చేసిన సేవలు, పనులకు గుర్తింపుగా మరోసారి నితీష్ కుమార్‌ను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారనే నమ్మకం నాకుంది' అని నిశాంత్ తెలిపారు.

**ఈ ఏడాది చివర్లో ఎన్నికలు**


ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందించిన 75 ఏళ్ల నితీష్ కుమార్ మరోసారి అధికారాన్ని ఆశిస్తున్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేలో జేడీయూ, చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీ భాగస్వామిగా ఉన్నాయి. ఈసారి నితీష్ కుమార్ ఇండియా కూటమి నుంచి గట్టిపోటీని ఎదుర్కొనే అవకాశం ఉంది. తేజస్వి యాదవ్ రాష్ట్రీయ జనతా దళ్, కాంగ్రెస్, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ, వామపక్షాలు ఇండియా కూటమిలో ఉన్నాయి. నితీష్ పాపులారిటీ తగ్గుతోందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేకు ఆయన సారథ్యం వహించక పోవచ్చని ప్రచారం జరుగుతోంది. అయితే బీహార్‌లో ఎన్డీయేకు నితీష్ సారథ్యం వహిస్తారని బీజేపీ స్పష్టత ఇచ్చింది. నితీష్ కుమార్ 2013లో ఎన్డీయేను విడిచిపెట్టి తన చిరకాల ప్రత్యర్థి లాలూ ప్రసాద్ యాదవ్‌తో చేతులు కలిపారు. 2017లో ఆర్జేడీని వీడి తిరిగి ఎన్డీయేలోకి



వచ్చారు. 2022లో తిరిగి ఎన్డీయేతో తెగతెంపులు చేసుకుని ఆర్జేడీతో కలిసారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు మరోసారి ఆయన పీఎం మోదీ క్యాంపులోకి వచ్చిచేరారు.

# 'ఆ టైమ్‌లో కిటికీలు తెరిచే ఉంచొచ్చు'

**న్యూఢిల్లీ:** విమాన ప్రయాణికులకు ఆహ్లాదం కలిగించే వార్త ఇది. ల్యాండింగ్, టేకాఫ్ సమయంలో కిటికీలో నుంచి బయటకు చూడాలనే ప్రయాణికుల ఆశ నెరవేరనున్నది. భారత వైమానిక దళంలోని జాయింట్ యూజర్ ఎయిర్ పోర్టులలో (జేయూఏఎస్))విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో కిటికీ షేడ్స్‌ను మూసివేసి ఉంచాలనే నిబంధనను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)ఉపసంహరించుకుంది.అయితే, విమానాశ్రయాలలో గ్రౌండ్ లేదా ఏరియల్ ఫోటోగ్రఫీపై నిషేధం కొనసాగుతుంది. పలు భద్రతా కారణాల దృష్ట్యా గతంలో టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో కిటికీ షేడ్స్‌ను కిందికి ఉంచాలంటూ డీజీసీఏ అన్ని వాణిజ్య, చార్టర్, ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేటర్లకు సూచించింది. ఈ సూచన ముఖ్యంగా ఇండో-



పాక్ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఎయిర్‌బేస్‌లను ఉద్దేశించి చేశారు. ఇప్పుడు ఈ నియమాన్ని సడలించారు. అయితే ఫోటోలు, వీడియోలు తీయడంపై గల నిషేధం భద్రతా కారణాల దృష్ట్యా అలాగే కొనసాగనుంది. ప్రయాణికులు తమ ప్రయాణంలో ఫోటోలు లేదా వీడియోలు తీయకూడదని డీజీసీఏ కోరింది. భారత వైమానిక దళం సూచనల ప్రకారం, భద్రత దృష్ట్యా ఫోటోగ్రఫీపై నిషేధం చాలా ముఖ్యమైనదని డీజీసీఏ స్పష్టం చేసింది. టేకాఫ్, ల్యాండింగ్ లేదా విమానం రన్‌వేపై ఉన్నప్పుడు ప్రయాణికులను ఫోటోలు లేదా వీడియోలు తీయడానికి అనుమతించరు. ఈ నియమం ముఖ్యంగా జాయింట్ యూజర్ ఎయిర్‌పోర్ట్‌లు అని పిలిచే ఐఏఎఫ్ ఎయిర్‌బేస్‌లకు వర్తిస్తుంది. పౌర, సైనిక విమాన కార్యకలాపాలు ఈ విమానాశ్రయాలలో కొనసాగుతాయి. పఠాన్‌కోట్, శ్రీనగర్, ఆగ్రా, బరేలీ, గ్వాలియర్ తదితర ఎయిర్‌బేస్‌లలో ఫోటోగ్రఫీపై నిషేధం వర్తిస్తుంది.

## ఆదిత్య థాకరే, ఫడ్నవిస్ మంతనాలు ఊపందుకున్న ఊహాగానాలు



**ముంబై:** మహారాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు కొత్తమీ కాదు. ఠాక్రే సోదరులు కలుస్తారంటూ కొద్దికాలంగా చెలరేగుతున్న ఊహాగానాలు ఇటీవల ఒకే వేదికపై ఉద్ధవ్, రాజ్ ఠాక్రే కలుసుకోవడంతో తెరిపిన పడ్డాయి. అయితే తాజాగా ఉద్ధవ్ ఠాక్రే, సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ మళ్లీ కలుస్తారనే ఊహాగానాలకు తెరలేచింది. ఇందుకు బలం చేకూరుస్తూ ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముంబైలోని ఓ హోటల్‌లో కలుసుకున్నట్టు సమాచారం. తొలుత ఆదిత్య ఠాక్రే శనివారం సాయంత్రం బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని సోఫిటెల్ హోటల్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత కొద్ది సేపటికి హోటల్‌కు ఫడ్నవిస్ వచ్చారు. అక్కడ ఇద్దరు నేతలు 'రహస్య' సమావేశం జరిపినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) మాత్రం ఫడ్నవిస్ హోటల్‌కు వెళ్లడం నిజమేనని, అయితే ఆయన ఆదిత్యను కలుసుకోలేదని తెలిపింది. వేర్వేరు కార్యక్రమాలకు కోసం వారిద్దరూ వచ్చారని, వారిమధ్య ఎలాంటి సమావేశం చోటుచేసుకోలేదని సీఎం కార్యాలయ అధికారి ఒకరు తెలిపారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్‌తో ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్‌సీపీ పొత్తు ఉంది. ఉద్ధవ్ ఠాక్రే శివసేన (యూబీటీ) విపక్ష మహా వికాస్ అఘాడిలో భాగంగా శరద్‌పవార్ ఎన్‌సీపీ, కాంగ్రెస్‌తో పొత్తు కలిగి ఉంది. కాగా, శనివారం సాయంత్రం ఆదిత్య ఠాక్రే, ఫడ్నవిస్ సమావేశం కావడం యాదృచ్ఛికం కాకపోవచ్చని పలువురు శివసేన (యూబీటీ), బీజేపీ నేతలు అభిప్రాయపడ్డారు. బీజేపీ, శివసేన (యూబీటీ) తిరిగి చేతులు కలిపితే అది ఆశ్చర్యకరమైన పరిణామం కాదనీ, 2019లోనూ ఈ పరిణామం జరిగిందని ఎన్‌సీపీ-ఎస్పీ నేత ప్రశాంత్ జగ్‌తప్ తెలిపారు. మహారాష్ట్రలో ఏదైనా జరగవచ్చని, 2019 తర్వాత కూడా అనేక అనూహ్య పరిణామాలను చూశామని చెప్పారు. రెండు పార్టీలు తిరిగి కలవాలని నిర్ణయిస్తే మహారాష్ట్ర ప్రజలు ఆశ్చర్యపోయేదేమీ ఉండదన్నారు. అయితే, శివసేన (యూబీటీ) వర్గం మహా వికాస్ అఘాడితోనే ఉండొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. లేదంటే ప్రజలను వంచించినట్టు అవుతుందని అభిప్రాయపడ్డారు.

**ఫడ్నవిస్ ఆహ్వానం**

ఈ వారం ప్రారంభంలో శాసన మండలిలో అంబాదాస్ దాన్వే ఫేర్‌ఫెల్ సందర్భంగా దేవేంద్ర ఫడ్నవిస్ సైతం ఉద్ధవ్ తమ వైపు వస్తే స్వాగతిస్తామని అన్నారు. 2029 వరకూ తాము అక్కడకు (విపక్షం వైపు) వెళ్లే అవకాశం లేదని, ఉద్ధవ్ ఈవైపు (అధికార పక్షం) వచ్చే విషయం ఆలోచించుకోవచ్చని అన్నారు.

## నేను డీకే పేరు చెప్పాలా? మీరు నాకు సూచిస్తారా?



కర్ణాటక సీఎం మార్పు అంశంపై గత కొన్ని రోజులుగా జోరుగా చర్చ నడుస్తోంది. సీఎం సిద్ధరామయ్యను మార్చే అవకాశం ఉందని, ఆ స్థానంలో డీకే శివకుమార్‌కు అవకాశం కల్పించడానికి రంగం సిద్ధమైందంటూ మీడియాలో ప్రచారం ఊపందుకుంది. అయితే దీనిపై సిద్ధరామయ్య కానీ, డీకే శివ కుమార్ కానీ ఇప్పటివరకూ ఎటువంటి ప్రకటన చేయలేదు. అయితే నిన్న (శనివారం, జూలై 19వ తేదీన) మైసూర్ జిల్లాలో జరిగిన పార్టీ ఈవెంట్‌లో ప్రభుత్వంలో నెలకొన్న అసంతృప్తిని సీఎం సిద్ధరామయ్య బహిరంగంగానే వెళ్లగక్కారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన ప్రసంగంలో ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ పేరును పేర్కొనాలనే సూచనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను కీర్తించే క్రమంలో కొత్త ప్రాజెక్టులను ప్రకటించడంలో భాగంగా ఏర్పాటు చేసిన 'సాధన సమావేశం'లో సీఎం సిద్ధరామయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా హాజరయ్యారు,. అయితే అత్యవసరంగా ఆయన బెంగళూరు బయల్దేరాల్సి ఉండటంతో వేదిక పైనుంచి ఉన్నపళంగా వెళ్లిపోయారు. అయితే సిద్ధరామయ్య ప్రసంగానికి సిద్ధమైన క్రమంలో పార్టీ ముఖ్యులను పరిచయం చేసే క్రమంలో డీకే పేరు ప్రస్తావించలేదు. అయితే డీకే, డీకే, డీకే అంటూ సభకు వచ్చిన జనం నుంచి స్పందన వచ్చింది. దీనిపై సిద్ధరామయ్యలో కోపం కట్టలు తెంచుకుంది. అదే సమయంలో డీకే పేరును మరిచిపోయారనే ఉద్దేశంతో కాంగ్రెస్‌కు చెందిన ఒక న్యాయవాది.. ఆ విషయాన్ని ఆయనకు తెలియజేసే ప్రయత్నం చేశారు. దీంతో సిద్ధరామయ్యకు కోపం మరింత ఎక్కువవైంది. ' డీకే శివకుమార్ ఇక్కడ లేరు.. అవునా.. కాదా.. దయచేసి మీరు వెళ్లి కూర్చోండి. మీరు ఏ తరహా న్యాయవాది' అంటూ కాస్త స్వరం పెంచి మరీ సిద్ధరామయ్య అనడంతో ఇది పార్టీలోని, ప్రభుత్వంలో అంతర్గత లుకలుకల్ని బయటపెట్టింది.

## పార్టీ కన్నా దేశమే ముఖ్యం'



తిరువనంతపురం: 'నేను భారతదేశం గురించి మాట్లాడేటప్పుడు, మా పార్టీని ఇష్టపడే వారి కోసమే కాకుండా, భారతీయులందరి కోసం మాట్లాడతాను. ఎవరైనా సరే పార్టీ ప్రయోజనాల కన్నా దేశానికే ప్రాధాన్యత ఇవ్వాలని' కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ పిలుపునిచ్చారు. ఇందుకు ఉదాహరణగా దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను వ్యాఖ్యలను గుర్తుచేస్తూ, 'భారతదేశమే నశించిపోతే ఇక ఎవరు బతుకుతారు?' అని ప్రశ్నించారు. జాతీయ ఐక్యత అనేది రాజకీయ వైరాన్ని అధిగమించాలని థరూర్ పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ముఖ్యంగా పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, కాంగ్రెస్ చేపడుతున్న దౌత్యపరమైన ప్రచారం, జాతీయవాద వైఖరిపై వస్తున్న విమర్శల నేపథ్యంలో శశి థరూర్ ఈ విధంగా వ్యాఖ్యానించారు. తిరువనంతపురంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ 'దేశం ప్రమాదంలో ఉన్నప్పుడు విభేదాలను పక్కన పెట్టి, భారతదేశం కోసం పనిచేయాలి. అప్పుడే మనమంతా శాంతియుతంగా జీవించగలం. నా దృష్టిలో దేశానికే ?తొలి ప్రాధాన్యత.. పార్టీలన్నీ దేశాన్ని మెరుగుపరచడానికి గల సాధనాలు. ఏ పార్టీకి చెందినవారైనా, ఆ పార్టీకి అనుగుణమైన మార్గంలో నడుచుకుంటూ మెరుగైన భారతదేశాన్ని రూపొందించేందుకు కృషిచేయాలి' అని అన్నారు. శశిథరూర్ తనపై వచ్చిన విమర్శలను తిప్పికొడుతూ ఈ విధమైన వ్యాఖ్యానాలు చేశారు. పహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాక్ ఉగ్రవాద సంబంధాలు, భారత వైఖరిని అమెరికా వంటి దేశాలకు తెలియజేసేందుకు ఏర్పాటైన అఖిలపక్ష ప్రతినిధి బృందానికి శశిథరూర్ నాయకత్వం వహించారు. ఈ సమయంలో ఆయన ప్రసంగాలపై పలు విమర్శలు వచ్చాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పరోక్షంగా థరూర్‌ను లక్ష్యంగా చేసుకుని, కాంగ్రెస్ పార్టీ దేశానికే ప్రాధాన్యతనిస్తుందని, అయితే కొందరు ముందు ప్రధాని మోదీ, తరువాత దేశం అనే విధంగా వ్యాఖ్యానిస్తున్నారని ఆరోపించారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఇది పూర్తిగా అక్రమ కేసు

-మొదటిపేజీ తరువాయి

దానికి సంబంధించి ఆధారాలతో సహా కేసు నమోదైంది. ఆ కేసును కొట్టేయించేందుకు, ఇప్పటి పాలసీని సమర్థించుకునేందుకు ఆయన తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఒకవైపు చంద్రబాబు తప్పు చేస్తూనే మరోవైపు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూపొందించిన పాలసీని తప్పుబడుతున్నారు. ప్రస్తుతం తన గత హయాంలోని అవినీతి పద్ధతులను పునః ప్రారంభించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా బెల్టుషాపులు, పర్మిట్ రూమ్‌లు వెలిశాయి. మా హయాంలో వేలాది బెల్టుషాపులు, పర్మిట్ రూమ్‌లను మూసివేయించాం. మద్యం దుకాణాలను కూడా గణనీయంగా తగ్గించాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిన ఆ చర్యలను కూటమి ప్రభుత్వం రద్దు చేసింది.

**మద్యం మాఫియా రంగంలోకి దిగింది**

వైన్ షాపులకు లైసెన్స్ మంజూరు విషయంలో మాఫియాదే పైచేయి అయింది. మా హయాంలో పారదర్శకంగా జరిగిన



ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దు చేశారు. రాష్ట్రంలో ఎల్లోమీడియాను అడ్డం పెట్టుకుని రాజకీయ కక్షసాధింపులకు దిగుతున్నారు. చంద్రబాబు మద్యం స్కాంతో సహా అనేక తీవ్రమైన అవినీతి కేసుల్లో ఉన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు తన మీద ఉన్న కేసుల దర్యాప్తును నిలిపివేశారు. ఆ విషయాల నుండి దృష్టి మళ్ళించడానికి మా పార్టీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు.

**వైఎస్సార్‌సీపీని ఎవరూ ఏమీ చేయలేరు**

చంద్రబాబు అసలు ఎజెండా ఏంటో ప్రజలందరికీ తెలిసిపోయింది. అక్రమ కేసులు, విచారణల పేరుతో వైఎస్సార్‌సీపీ నాయకులను అరెస్టు చేసి, జైలుపాలు చేయటానికే సిట్‌ని ఏర్పాటు చేశారు. కానీ వాస్తవాలేంటో కోర్టు విచారణలోనే తేలుతుంది. మద్యం కేసు రాజకీయ ప్రేరేపిత కేసు చట్టం ముందు ఇది ఎంతమాత్రం నిలబడదు. ప్రజలకు దగ్గరగా ఉన్న వైఎస్సార్‌సీపీని ఎవరూ ఏమీ చేయలేరు.

**ప్రజా గొంతుకగా వైఎస్సార్‌సీపీ**

ప్రజల గుండెల్లో వైఎస్సార్‌సీపీ బలంగా పాతుకుపోయింది. ప్రతిపక్షంగా వున్న పార్టీని అణచివేసేందుకు జరుగుతున్న కుట్రలు నిలబడవు. వైఎస్సార్‌సీపీని అణచివేయాలనుకున్న ప్రతిసారీ మేము ధైర్యంగా నిలబడ్డాం. ప్రజలతో కలిసి ఉంటాం, వారి గొంతుకగా నిలబడతాం. ఈ అన్యాయాన్ని ఎదుర్కుంటూ వైఎస్సార్‌సీపీ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తుంది' అని స్పష్టం చేశారు.

# ఎంపీ మిథున్‌రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్

ఏపీ మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఆగస్టు 1 వరకు మిథున్‌రెడ్డికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మిథున్‌రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు అధికారులు తరలించారు. ఆయణ్ని జైలుకు తరలిస్తున్నారన్న సమాచారంతో పెద్ద ఎత్తున వైఎస్సార్సీపీ కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నేరుగా వాహనంలోనే జైలు లోపలికి తీసుకెళ్లిపోయారు. దీంతో పార్టీ శ్రేణులు క్రమంగా అక్కడి నుంచి వెనుదిరిగారు.

ఇప్పటివరకు అరెస్టైన నిందితులను సిట్ ఆగస్టు 1న కోర్టులో ప్రవేశపెట్టనుంది. మద్యం కేసులో ఇరువైపు వాదనలు విన్న అనంతరం ఈ మేరకు న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు. సిట్ తరఫున న్యాయవాది కోటేశ్వరరావు వాదనలు వినిపించగా, మిథున్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించారు.

**29 కారణాలను నివేదించిన సిట్**

తొలుత వైద్యపరీక్షల అనంతరం విజయవాడ ఏసీబీ కోర్టు జడ్జి ముందుకు వైఎస్సార్సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ప్రవేశపెట్టారు. మద్యం కేసులో మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు జడ్జి ముందు హాజరుపర్చారు. మిథున్‌రెడ్డి అరెస్టుకు 29 కారణాలను సిట్ అధికారులు కోర్టుకు నివేదించారు. సెక్షన్ 409, 420, 120 (బీ), రెడ్‌విత్ 34, 37, ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్ట్ కింద 7, 7ఏ, 8, 13(1)(బీ), 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మిథున్‌రెడ్డికి రిమాండ్ విధించాలని సిట్ తరఫు న్యాయవాదులు కోరారు. మద్యం కేసు మనీ ట్రైల్‌లో మిథున్‌రెడ్డి పాత్రపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని కోర్టుకు నివేదించారు.

**ఏ2 వాసు దేవరెడ్డి, ఏ3 సత్యప్రసాద్**

అదే విధంగా ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్‌పై గ్రౌండ్ ఆఫ్ అరెస్ట్‌లో సిట్ కీలక అంశాలు పేర్కొంది. మద్యం కేసులో మిథున్‌రెడ్డి నేరం చేసినట్టు ప్రాథమికంగా గుర్తించామని, మద్యం కేసు మొదలు నుంచి అమలు వరకు మిథున్‌రెడ్డి ప్రధాన కుట్రదారు అని తెలిపింది. సత్యప్రసాద్‌కు నాన్ కేడర్ ఐఏఎస్‌గా పదోన్నతి ఇస్తామని కుట్ర అమలు చేయించారని, మద్యం కేసులో ప్రభుత్వ ఉద్యోగి సత్యప్రసాద్ ఏ3గా ఉన్నట్లు కోర్టు దృష్టికి తీసుకొచ్చినట్లు సిట్ వెల్లడించింది.

మద్యం స్కామ్ అమలు కోసమే సత్యప్రసాద్‌ను ప్రత్యేక అధికారిగా నియమించారన్న సిట్, ఏ2 వాసు దేవరెడ్డి, ఏ3 సత్యప్రసాద్‌లను మిథున్‌రెడ్డి నేరుగా ప్రభావితం చేసినట్లు సిట్ పేర్కొంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో కీలక బాధ్యతల్లో ఇద్దరు అధికారులూ ఉన్నారని, రాష్ట్ర ఆదాయానికి భారీ నష్టం చేకూరేలా మిథున్‌రెడ్డి సూచనలు చేశారని కోర్టు దృష్టికి సిట్ తీసుకొచ్చింది.

**మిథున్‌రెడ్డి తరఫు లాయర్ల వాదనలు**

మిథున్‌రెడ్డి మూడుసార్లు ఎంపీగా, ప్యానెల్ స్పీకర్‌గానూ పనిచేశారని ఆయన తరఫు లాయర్లు వాదించారు. మిథున్‌రెడ్డి అరెస్టు విషయంలో స్పీకర్‌కు సమాచారం ఇవ్వలేదన్నారు. మిథున్‌రెడ్డి వై కేటగిరీ భద్రత కలిగిన ఎంపీ అని, రిమాండ్ విధిస్తే భద్రత దృష్ట్యా నెల్లూరు జైలులో ప్రత్యేక బ్యారక్ కోరారు. అయితే గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ ఇవ్వాలని సిట్ న్యాయవాదులు కోరారు. పోలీస్ కస్టడీకి తీసుకోవాల్సి ఉన్నందున సబ్ జైలులో రిమాండ్ ఇవ్వాలంటూ సిట్ లాయర్లు కోర్టుకు తెలిపారు.

అంతకుముందు వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్?రెడ్డికి విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, షుగర్, ఈసీజీ వంటి సాధారణ వైద్యపరీక్షలను చేపట్టారు. సుమారు అరగంటపాటు వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం రిపోర్టులు వచ్చిన తర్వాత మిథున్ రెడ్డిని కోర్టుకు తరలించారు. మిథున్ రెడ్డిని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చే క్రమంలో పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. క్యాజువాల్టీ వార్డులోకి ఎవరినీ అనుమతించకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. వైద్యపరీక్షలు అనంతరం ఎంపీ మిథున్ రెడ్డిని న్యాయస్థానానికి తరలించారు.

మద్యం ముడుపుల కేసులో ఏ4గా మిథున్ రెడ్డి అరెస్టు కాగా, ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన వారిలో 12వ నిందితుడు. మద్యం పాలసీ రూపకల్పన, మద్యం ముడుపుల నెట్?వర్క్?ను అమలు చేయడంలో మిథున్ రెడ్డిది కీలకపాత్ర అని సిట్ భావిస్తోంది. పేరున్న కంపెనీల బ్రాండ్లను తరిమేసి సొంత డిస్టిలరీలతో నాసిరకం బ్రాండ్ల తయారీ ద్వారా మిథున్ రెడ్డి లబ్ధి పొందారనేది మరో ఆరోపణ. మొత్తం మీద ఈ కేసులో ఎంపీ స్థాయి వ్యక్తికి కోర్టు రిమాండ్ విధించడంతో, మద్యం ముడుపుల కేసు దర్యాప్తు మరింత ఊపందుకునే అవకాశం ఉంది.

**ఈ కేసులో అరెస్టైన తొలి ప్రజాప్రతినిధి**

మద్యం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో ఒకరు, ఈ కేసులో కీలక నిందితుడైన పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 8 వరకు గంటల వరకూ సుదీర్ఘంగా ప్రశ్నించిన దర్యాప్తు అధికారులు, విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించకపోవటంతో నిర్బంధంలోకి తీసుకున్నారు. ఈ మేరకు మిథున్‌రెడ్డి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. ఈ కేసులో అరెస్టైన తొలి ప్రజాప్రతినిధి ఆయనే.

జగన్ సర్కార్ హయాంలో నూతన మద్యం విధానం ముసుగులో దోపిడీకి కుట్ర, అమలుకు ఏర్పాట్లు, వైఎస్సార్సీపీ ముఠా సభ్యులకు దిశానిర్దేశం చేయటంలో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిదే 'మాస్టర్ మైండ్' అని సిట్ దర్యాప్తులో గుర్తించింది. డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి ముడుపుల వసూళ్ల కోసం రాజ్ కెసిరెడ్డితో కలిసి హవాలా నెట్‌వర్క్ రూపొందించటంతో పాటు వసూలు చేసిన మొత్తాల్ని 'బిగ్‌బాస్'కు చేర్చటంలో మిథున్?రెడ్డి కీలక పాత్ర పోషించారని తేల్చింది.

పలు డిస్టిలరీలను గుప్పిట్లో పెట్టుకుని సొంత బ్రాండ్ల మద్యం తయారు చేయించి లబ్ధి పొందటమే కాకుండా, ముడుపుల డబ్బులను ప్రతి నెలా రూ.5 కోట్ల చొప్పున వాటాగా పొందారని దర్యాప్తులో వెల్లడైంది. వీటన్నింటికీ కీలక ఆధారాలు లభ్యమవటంతో మిథున్?రెడ్డిని అరెస్టు చేశారు. ఇప్పటికే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్?ను సుప్రీంకోర్టు, హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. తాజాగా మిథున్?రెడ్డిని నేడు కోర్టులో హాజరుపరిచగా, కోర్టు రిమాండ్ విధించింది.

# ఆఫీస్ లో రొమాన్స్ కల్చర్

ప్రేమ ఎప్పుడు, ఎక్కడ మొదలవుతుందో ఎవరు చెప్పలేరు కరెక్టే. కానీ పెళ్లి తర్వాత కూడా ప్రేమలు పుడుతున్నాయంటూ రీసెంట్ స్టడీ తెలిపింది. అదీ కూడా ఎక్కడో కాదు.. ఆఫీస్?లే అడ్డాగా మారుతున్నాయంటూ షాకింగ్ విషయాలు వెల్లడించింది. ప్రస్తుతం మార్కెట్?లో రొమాంటిక్? రిలేషన్?షిప్స్ అందుబాటులో ఉంటున్నాయి. మార్కెట్?లో ఉన్నాయంటే ఇవేమి కొనుక్కునేవి కాదు. కానీ మార్కెట్?లో దొరికే వస్తువుల్లా మారిపోయాయి రిలేషన్?షిప్స్. ముఖ్యంగా జెన్? జి కిడ్స్ ఈ రిలేషన్? షిప్స్? ట్రెండ్స్?ని బాగా ఫాలో అవుతున్నారు. ప్రతి వ్యక్తితోనూ వారికున్న రిలేషన్?కి విచిత్రమైన పేర్లు పెట్టేసి ట్రెండ్ చేస్తున్నారు. తాజాగా జరిగిన సర్వే ప్రకారం.. ఆఫీసులో పనితో పాటు.. ఉద్యోగులు ప్రేమలో కూడా పడుతున్నారని.. దానికి కూడా కొన్ని కారణాలు ఉన్నాయని తెలిపింది. ఇంతకీ ఆ సర్వే ఏంటి? దానిలోని షాకింగ్ విషయాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. రిలేషన్? షిప్స్? అనేవి రోజు రోజుకి కొత్త రంగు పులుముకుంటున్నాయి. ఈ రంగుల ప్రపంచం కోసం స్కూల్, కాలేజీ రోజులకే వెళ్లక్కర్లేదు. ఆఫీసులకు కూడా వెళ్లొచ్చు. ఇది మేము చెప్పేది కాదు.. ఈ అంశంపై నిర్వహించిన అనేక పరిశోధనలు చెప్తున్నాయి. పెళ్లికానీ వారితో పాటు.. వివాహితులు కూడా ఆఫీసుల్లోని తమ సహోద్యోగులతో ప్రేమ వ్యవహారాలు నడిపిస్తున్నారని తేలింది. ఇక్కడ గుర్తించాల్సిన మరో విషయం ఏమిటంటే.. గతంలో ఇతర దేశాల్లో ఈ కల్చర్ ఉండేదని.. ఇప్పుడు ఇండియాలో కూడా ఇది సాధారణంగా మారిపోయిందని తేల్చింది. ఈ సెన్సిటివ్ అంశంపై ఫోర్బ్స్ అడ్వైజర్ 2023-24కు గానూ ఓ సర్వే నిర్వహించింది. దీనిలో భాగంగా వారు 100 మంది ఉద్యోగులలో 60 మంది ఉద్యోగులు ఆఫీసు ప్రేమలో భాగమవుతున్నారంటూ షాకింగ్ విషయాలు తెలిపింది. హైలెట్ ఏంటి అంటే వీరిలో 40 శాతం మంది తమ పార్టనర్?తో కలిసి జీవించలేకపోతున్నామనే రీజన్ చూపించి.. ఆఫీస్ రిలేషన్?లోకి వెళ్తున్నారట. అటు తమ పార్టనర్?తో పాటు.. ఇటు లవ్?లో ఉన్నవారిని మోసం చేస్తూ ప్రేమ బంధాన్ని కొనసాగిస్తున్నట్లు తేలింది. ఫోర్బ్స్ అడ్వైజర్స్ చేసిన ఈ సర్వేలో 2000 మంది ఉద్యోగులు పాల్గొనగా.. వారిలో 61 శాతం మంది ఈ తరహా రిలేషన్?లోకి వెళ్లినట్లు తెలిపారు. 50 శాతం మంది ఉద్యోగులు తమ సహోద్యోగులను ఫ్లర్ట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇండియాలోని పలు నగరాల్లో ఈ ఆఫీస్ ప్రేమలు పెరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇండియాలో, ప్రపంచవ్యాప్తంగా పెద్ద నగరాల్లో పని చేసే ఉద్యోగుల్లో 20 నుంచి 25 శాతం మంది తమ సహోద్యోగితో రిలేషన్ పెంచుకున్నట్లు తెలిపారు. ఆఫీస్?లో ఈ తరహా రిలేషన్స్ పెరగడానికి కొన్ని కారణాలు ఉన్నాయట. దానిలో మొదటిది ఏంటి అంటే.. ఆఫీస్ తర్వాత బయటకు వెళ్లి లవ్? లైఫ్?ని వెతుక్కోవడం కష్టమవుతుందట. అంత సమయం ఉండట్లేదు కాబట్టి.. పైగా ఆఫీస్?లోనే ఎక్కువ సమయం ఉంటారు కాబట్టి.. బయటకు వెళ్లే అవసరం లేకుండా అదే ప్రదేశంలో లవ్ లైఫ్?ని ఎంచుకుంటున్నారట. ఈ తరహా ప్రేమను కొనసాగించడం చాలా ఈజీ అని 65 శాతంమంది ఒప్పుకున్నారు. సమస్యలను ఒకరికొకరు పంచుకోవడం ప్రారంభించినప్పుడు ఈ స్నేహం మొదలవుతుందన్నారు. ఈ తరహా రిలేషన్ కొనసాగించేవారు వర్క్?ని పక్కన పెడుతున్నారా అంటే లేదట. ఇంకా త్వరగా తమ టార్గెట్స్?ని కంప్లీట్ చేస్తున్నారట. అప్పుడు తాము ప్రేమించిన వారితో ఎక్కువ సమయం గడపవచ్చని భావిస్తున్నారట. ఈ ఆఫీస్ రిలేషన్ వల్ల కుటుంబంపై కచ్చితంగా ప్రభావం ఉంటుందట. ఎందుకంటే బయట కావాల్సిన రిలీఫ్ దొరికేస్తుంటే ఇంక ఇంట్లో దాని గురించి ఆలోచించట్లేదట. పైగా ఇంటికెళ్తే ఖర్చులు, బాధలు, వంటివే ఎక్కువగా కనిపిస్తాయట. కేవలం తిని, పడుకోవడానికి ఇంటికి వెళ్లేవారు కూడా ఉన్నారు. మరి ఫ్యామిలీతో టైమ్ స్పెండ్ చేసే వీలు ఎక్కడ ఉంటుంది. ఈ ఆఫీస్ రిలేషన్స్ వల్ల సొంత ఫ్యామిలీకి దూరమవుతున్నారని గుర్తిస్తే ఈ ట్రెండ్ కాస్త కనుమరుగయ్యే అవకాశముంది. ఇది క్లాసిక్ రిలేషన్?గా చెప్పొచ్చు. ఇద్దరు వ్యక్తులు జీవితాంతం కలిసి ఉండాలని కోరుకుంటూ లేదా డేటింగ్ చేస్తూ పెళ్లి చేసుకోవాలనుకుంటే దానిని రిలేషన్?షిప్ అంటారు. దీనిలో కమిట్?మెంట్ మేజర్ రోల్ ప్లే చేస్తుంది. అలాగే ఒకరికొకరు ఇచ్చుకున్న ప్రామిస్?లను వర్క్? అవుట్ చేసేందుకు ఇద్దరు ప్రయత్నిస్తూ ఉంటారుఈ రిలేషన్?లో ఇద్దరూ ఒకరినొకరు ఇష్టపడతారు. కానీ దానికంటూ ఏమి పేరు పెట్టరు. వీరు డేట్స్?కి వెళ్తారు. రోజంతా చాటింగ్ చేసుకుంటారు. కొన్ని సందర్భాల్లో రొమాన్స్ కూడా చేసుకుంటారు. కానీ ఈ రిలేషన్?ని సీరియస్?గా తీసుకెళ్లరు. పరిస్థితులకు అనుగుణంగా తమ రిలేషన్ కొనసాగిస్తారు. ఈ రిలేషన్?లో ఇద్దరూ ప్రేమించుకుంటారు. అలాగే వీరిద్దరూ వేరే వాళ్లతో రిలేషన్?ని పెట్టుకున్నా ఎలాంటి గొడవలు లేకుండా యాక్సెప్ట్ చేస్తారు. ఈ రిలేషన్?షిప్?ని కమ్యూనికేషన్?తో, నమ్మకంతో ముందుకు తీసుకెళ్తారు. ఎలాంటి జెలసీ ఉండదు. ప్రేమించుకున్న ఇద్దరు వ్యక్తులు సిటీకి దూరంగా, విదేశాల్లో ఉంటూ తమ ప్రేమను కొనసాగిస్తే దానిని లాంగ్ డిస్టెన్స్ రిలేషన్?షిప్ అంటారు. తమ శారీరక, మానసిక రిలేషన్?ని కాల్స్, మెసేజ్?లు, వీడియో చాట్స్?తో రిప్లేస్ చేస్తారు. వాళు కలిసినప్పుడు ఆ మూమెంట్?ని సెలబ్రేట్? చేసుకుంటారు. ఇద్దరు ప్రేమించుకున్న వ్యక్తులు విడిపోయేంత గొడవపడిన మళ్లీ కలిసి ఉండడాన్ని లవ్ హేట్ రిలేషన్?షిప్ అంటున్నారు. వారిపై ప్రేమను, కోపాన్ని, ఫ్రస్టేషన్?ని కూడా ఒకేలా ఎదుటి వ్యక్తికి చూపిస్తారు. క్రిస్పీగా చెప్పాలంటే వారు ఒకరికొకరు అర్థంకారు. కానీ కలిసే ఉంటారు. విడిపోయి ఉండలేరు. ఆఫీస్ కోసం తర్వగా ఇంటి నుంచి బయల్దేరడం, ఆఫీస్? నుంచి లేట్?గా రావడం వల్ల వారికి ఆఫీస్? అన్ని రకాలుగా సేఫ్ అనిపిస్తుందని తెలిపారు. ఎక్కువ సమయం ఆఫీస్?లోనే గడపడం వల్ల బంధం పెరుగుతుందట. ఆఫీస్? ఒత్తిడిలో వారికి ఈ రిలేషన్ రిలీఫ్?ని ఇస్తుందని పేర్కొన్నారు. అలాగే టెక్నాలజీ కూడా వీరి బాండింగ్ పెంచడంలో హెల్ప్ అవుతుందని.. ఇంట్లో ఉన్నా సరే ఆఫీస్ మీటింగ్ అంటూ.. వర్క్ కాల్స్ అంటూ రిలేషన్?ని కంటిన్యూ చేయడం ఈజీ అవుతుందని గుర్తించారు. ఇంట్లో ఉండే సమయం తగ్గిపోవడం వల్ల లవ్ లైఫ్ కూడా తగ్గిపోతుంది. దానివల్ల ఆఫీస్ అఫైర్స్ పెరుగుతున్నాయట. అలాగే ఈఎంఐలు, పిల్లల టెన్షన్, ఇతర ఖర్చులు ఇంటికి వెళ్లాక పూర్తి రిలేషన్?పై ప్రభావం చూపిస్తున్నాయట.

## కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి... ఇప్పుడు కక్షసాధింపు అంటారా?: మంత్రి అనగాని

ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ దర్యాప్తు

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్

కక్ష సాధింపు చర్య అంటూ వైసీపీ నేతల ఆగ్రహం

జగన్ పై మండిపడిన మంత్రి అనగాని

మద్యం కుంభకోణంలో భారీ దోపిడీకి పాల్పడ్డారంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి, ఇప్పుడు అరెస్ట్ చేస్తే కక్ష సాధింపు చర్యలంటారా? అని మండిపడ్డారు. డిజిటల్ చెల్లింపులు లేకుండా వేల కోట్ల రూపాయలను దోచుకున్న వారిని సిట్ అధికారులు విచారణ చేస్తూ నిందితులను ఒక్కొక్కరినీ అరెస్టు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కుంభకోణంలో ప్రజలకు, విచారణ అధికారులకు సమాధానం చెప్పకుండా... కక్షసాధింపు అనడం సరికాదని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని వైసీపీ అధినేత జగన్‌పైనా విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు హత్యలు, దాడులు, అక్రమ కేసులతో అరాచక పాలన సాగించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. మద్యం కుంభకోణంలో నిందితుల ఆస్తుల జప్తుకు విజయవాడ కోర్టు ఇటీవల అనుమతి ఇచ్చిన నేపథ్యంలో, రూ.32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేసేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయని, ఆగస్టు 1లోపు నిందితులకు నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించిందని మంత్రి వెల్లడించారు. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోందని, నిందితులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమని ఆయన స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ డ్రోన్ మార్ట్ పోర్టల్

**విజయవాడ :** ఏపీ సర్కార్ సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్ డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించింది. ఈ పోర్టల్ ద్వారా వివిధ రకాల డ్రోన్ సేవలను అందిచనుంది. వ్యవసాయం,న్యాష్మ్, విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో ఈ సేవలు ఉపయోగపడనున్నాయి. టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం.. డ్రోన్ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు సంబంధించి ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ను సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. డ్రోన్ మార్ట్ ద్వారా వ్యవసాయం సహా వివిధ రంగాల్లో డ్రోన్ల ద్వారా సేవలు పొందేందుకు పోర్టల్‌ను ఏపీ డ్రోన్ కార్పోరేషన్ రూపొందించింది. ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ద్వారా వ్యవసాయం,న్యాష్మ్, విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో ఈ పోర్టల్ ద్వారా సేవలు పొందవచ్చు. రైతులు తమ పొలాల్లో మందులు పిచికారీ చేయాలంటే డ్రోన్లు వినియోగిస్తున్నారు. డ్రోన్ల ద్వారా పంటల పర్యవేక్షణ కూడా చేపట్టవచ్చు. ఇలాంటి సేవలను పోర్టల్ ద్వారా సాధారణ రైతులూ వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఇప్పుడు అందరికీ కల్పిస్తోంది. డ్రోన్లతో టెక్నాలజీని వినియోగించుకుని సర్వేలు చేపట్టడం, పెద్దఎత్తున పనులు చేపట్టే సందర్భంలో డ్రోన్లతో పర్యవేక్షించడం, సెక్యూర్టీ, మ్యాపింగ్ వంటి సేవలు డ్రోన్ల ద్వారా చేపట్టవచ్చు. ఈ తరహా సేవలను ఇకపై డ్రోన్ మార్ట్ ద్వారా పొందవచ్చు. డ్రోన్ మార్ట్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అందుబాటులోకి తెచ్చారు. డ్రోన్ సేవలు అవసరమైన వారికి సర్వీస్ ప్రొవైడర్లను డ్రోన్ మార్ట్ పోర్టల్ అందుబాటులోకి తెస్తుంది. ప్రభుత్వ విభాగాలను.. వివిధ సంస్థలను.. సర్వీస్ ప్రొవైడర్లను ఈ పోర్టల్ అనుసంధానం చేస్తుంది. సర్వీస్ ప్రొవైడర్లతో కస్టమర్లు సర్వీస్ ఛార్జీలపై సంప్రదింపులు జరిపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన సేవలతో పాటు.. ఈ పోర్టల్ భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. డ్రోన్ సేవలు సామాన్యులకు అందుబాటు ధరల్లో ఉండేలా చూస్తే.. మరింత ఆదరణ పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు తల్లికి వందనం నిధులు విడుదల

-మొదటిపేజీ తరువాయి

1, 2వ సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు.. మొత్తం ర్యాంకింగ్ ఆధారంగా రూ.5,200 నుంచి రూ.10,972 వరకూ పిల్లల తల్లుల ఖాతాలో నగదు వేసింది. ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చాయి. ఆ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదికి తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకానికి నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం ద్వారా 42,69,459 మంది తల్లుల ఖాతాల్లో 67,27,164 మంది విద్యార్థులకు రూ. 15 వేలు చొప్పున నగదు జమ చేస్తున్నారు. అయితే ఈ రూ.15 వేలల్లో రూ.2వేలు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉండే ఖాతాలకు మళ్లించి.. పాఠశాలల నిర్వహణ, అభివృద్ధి, పారిశుద్ధ్యం కోసం వినియోగిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ తల్లికి వందనం నిధులను ఆయా కార్పొరేషన్ల ద్వారా విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.

## రాయలసీమ, కోస్తా జిల్లాల్లో మోస్తరు వర్షాలు



-మొదటిపేజీ తరువాయి

కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుంది. మరోవైపు ఈ నెల 24 నాటికి ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. వీటి ఫలితంగా ఉత్తర కోస్తా, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అదేవిధంగా ఒకటి లేదా రెండుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. గంటకు 40 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశమున్నట్లు అధికారులు వివరించారు. దక్షిణ కోస్తాతో పాటు రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతో పాటు ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలానికి 1,56,516 క్యూసెక్కులు చేరుతోంది. శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 87,525 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20,000 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 32,210 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.50 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు. ప్రస్తుతం 201.58 టీఎంసీలుగా కొనసాగుతోంది. మరోవైపు రుతు పవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా పలుచోట్ల విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో దక్షిణాది రాష్ట్రాలకు ఐఎండీ కీలక హెచ్చరికను జారీ చేసింది. జులై 19 నుంచి 23 వరకు ఏపీ, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ప్రత్యేకించి కేరళకు అతి భారీ వర్ష సూచన ఉందని పేర్కొంది. అదే విధంగా జులై 20 నుంచి 23 మధ్య మహారాష్ట్ర, గోవాలలో భారీ వర్షాలు కురవొచ్చని అంచనా వేసింది. వరద ముంపునకు గురయ్యే అవకాశమున్న ప్రాంతాల్లో ముందుజాగ్రత్త చర్యలను చేపట్టాలని ఐఎండీ తెలిపింది. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించింది. జనజీవనంపై భారీ వర్షాలు, వరదల ప్రతికూల ప్రభావాన్ని వీలైనంత మేరకు తగ్గించేందుకు ముందస్తు చర్యలు అవసరమని భారత వాతావరణ విభాగం వెల్లడించింది.

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా

## త్రినేత్రా ఆసుపత్రి మెగా వైద్య శిబిరం ప్రారంభం.



**పోలవరం స్వర్ణసాగరం**

బుట్టాయగూడెం మండలంలోని దొరమామిడి గ్రామంలో ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికారికంగా ప్రారంభించారు. జంగారెడ్డిగూడెం త్రినేత్రా ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు వైద్య సేవలు పొందేందుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎజెన్సీ ప్రాంతాల ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే సంకల్పంతో త్రినేత్రా ఆసుపత్రి చేపట్టిన ఈ మెగా వైద్య శిబిరం నిజమైన సేవా దృక్పథానికి ప్రతిరూపమన్నారు. ప్రజల ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత. ఇలాంటి శిబిరాల ద్వారా గ్రామీణ ప్రాంతాల ఆరోగ్య సమస్యలపై మేం మరింత దృష్టి పెట్టగలుగుతున్నాం అన్నారు.దఅనేక మంది వైద్యులు, నర్సులు, సాంకేతిక నిపుణులు తమ సేవలు అందించగా, వందలాది మంది గ్రామస్తులు వివిధ వైద్య పరీక్షలు చేయించుకొని, ఉచిత మందులు కూడా అందుకున్నారు, ఎజెన్సీ వాసులకు ఆరోగ్య సేవలు అందించడమే నిజమైన ప్రజాసేవ అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్లమెంట్లో ప్రస్తావించాల్సిన అంశాలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం.. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.




**ఏలూరు స్వర్ణసాగరం**

ఈనెల 21 నుంచి జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా లోక్‌సభలో ప్రధానంగా ప్రస్తావించాల్సిన అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఉండవల్లిలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన తెలుగుదేశం పార్లమెం టరీ పార్టీ సమావేశంలో కేంద్ర మంత్రులు, సహచర ఎంపీలతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు కేంద్ర నుంచి రాబట్టేలా లోక్ సభలో ప్రస్తావించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగు సూచనలు చేశారని ఎంపీ తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ప్రస్తావించాల్సిన అంశాలు, వ్యూహాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రధానంగా చర్చించినట్లు ఎంపీ పేర్కొన్నారు. ముఖ్యంగా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి రైల్వే, ఎన్.హెచ్, ఇతర సమస్యలను లోక్ సభలో ప్రస్తావించి, కేంద్రం నుంచి సాధ్యమైనన్ని ఎక్కువ నిధులు రాబట్టేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

## విశ్వ హిందూ పరిషత్ చిత్తూరు నగర అధ్యక్షులుగా హరిప్రసాద్ రెడ్డి





**చిత్తూరు, స్వర్ణసాగరం, జూలై 20**

ఓం నమఃశివాయ దేశం కోసం, ధర్మం కోసం, విశ్వ హిందూ పరిషత్ చిత్తూరు నగర అధ్యక్షులుగా నియమితులైన హరి ప్రసాద్ రెడ్డి అన్నకి నా హృదయపూర్వక అభినందనలు. పురాతన దేవాలయాల పూర్వ వైభవం కోసం నిత్యం శ్రమిస్తున్న హరి ప్రసాద్‌రెడ్డి అన్నను విశ్వహిందూ పరిషత్ చిత్తూర్ అధ్యక్షులుగా నియమిం చడం వలన ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన మా అన్నకు దక్కిన గౌరవంగా భావిస్తూ, ఆలయాలను పునరుద్ధించడం కోసం ఎంతో శ్రమిస్తున్న కార్యకర్తలకు నూతన ఉత్తేజాన్ని కల్పించినట్లు అవుతుందని ఇలాగే అందరినీ కలుపు కొని మరింత ఎత్తుకు ఎదగాలని విశ్వ హిందూ పరిషత్ నామమును దశ దిశలలో విస్తరింప చేయాలని కోరుకుంటూ, ఇంకా ధర్మం కోసం అందరినీ ముందుండి నడిపించే శక్తిని కలిగించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ మరోసారి విశ్వహిందూ పరిషత్ చిత్తూరు నగర అధ్యక్షులుగా ఎన్నికైన మా అన్నకి శుభాకాంక్షలు. మీ తమ్ముడు కమల్ రెడ్డి, కల్లూరుపల్లె, బంగారుపాళ్యం.

## ఉల్లాసంగా..ఉత్సాహంగా..

**కనిగిరి స్వర్ణసాగరం జూలై 20**



కాకి పిచ్చుక పాఠశాల నందు చిన్నారులు ఆదివారం ఆటలు ఆడి పాటలు పాడి ఉత్సాహంగా ఆనంద ఆదివారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ చిన్నారులచే సింహం జింక ఆట, బకెట్ల నందు బంతులు వేయుట, వామన గుంటలు, ఏడు పెంకులాట, చదరంగం, రంగులను గుర్తించడం వంటి ఆటలు ఆడించి చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం తెనాలి రామకృష్ణుని కథ, ఐకమత్యమే మహాబలం వంటి కథలను బోధించి చిన్నారులకు అందులో గల నీతిని వివరించారు. ఊర పిచ్చుక అనే తమాషా పద్యాన్ని పిల్లలందరి చేత పాడించారు. ఆటలు బాగా ఆడి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో

## 500 మందికి శిరిడి దర్శన భాగ్యం

బాబా ఆశీర్వాదంతో సాధ్యమన్న రామ్మూర్తి రెడ్డి



**రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 20**

రేణిగుంట రైల్వే స్టేషన్ నుండి 500 మంది భక్తులతో షిరిడి దర్శనానికి బయలుదేరిన అభయ సాయి ట్రస్ట్ చిత్తూరు చైర్మన్ రామ్మూర్తి రెడ్డి హిందువుల ప్రతి ఒక్కరి కళ షిరిడి సాయిబాబా దర్శన భాగ్యం పొందడం. ఈ అవకాశాన్ని భక్తులందరికీ కల్పిస్తున్న ఏకైక వ్యక్తి ఎల్.బి.ఐ అభయ సాయి ట్రస్ట్ చైర్మన్ రామ్మూర్తి రెడ్డి, 2004వ సంవత్సరంలో ట్రస్టును స్థాపించి తాను సంపాదించిన దాంట్లో పేదలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఒక దృఢమైన సంకల్పంతో హిందువులు అత్యంత పవిత్రంగా భాగ్యంగా దర్శించుకోవాలన్న శిరిడి సాయిబాబా యాత్ర దర్శనానికి నాందిగా ఉండాలని 100 మందితో ప్రారంభించి అంచలంచలుగా ఎదిగి నేడు 500 మంది భక్తులకు దర్శన భాగ్యం అందిస్తూ తమ మంచి వ్యక్తిత్వంతో మానవ దృక్పథంతో చాటుకుంటున్నారు, అలాగే షిరిడి యాత్రలో పాల్గొనే ప్రతి ఒక్కరికి సౌకర్యాలను మరి ముఖ్యంగా వృద్ధుల భద్రత, వైద్య సదుపాయాలు శ్రద్ధతో కల్పిస్తూ భక్తిని చాటుకుంటున్నారు, షిరిడి బాబా యాత్ర ఒక్కటే కాకుండా కట్టమంచిలోని శ్రీ అభయ సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఈ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు ఇళ్ల కట్టడాలను కూడా నిర్వహించారు. భవిష్యత్తులో సాయిబాబా దయవల్ల 20 సంవత్సరాలు నుండి సేవ చేసే భాగ్యం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని ట్రస్ట్ నిర్వాహకులు లోకేష్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.

## కొత్తపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





**కోట స్వర్ణసాగరం జూలై 20**

కోట మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామ పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు యూనిట్ ఇంచార్జ్ నెల్లూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపార్టీ ఇంచార్జీ మట్టిగుంట సురేంద్రబాబు పర్యవేక్షణలో నెల్లూరుపల్లి, కొత్తపాలెం, విశ్వనాథపుర అగ్రహారం 173,174,175, బూత్ కన్వీనర్‌లు గుండాల సుబ్రమణ్యం,చేవూరు కోటేశ్వరరావు, యనాటి నారాయణ మరియు బూత్ కోకన్వీనర్లు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కుటుంబాల్లో ప్రభుత్వం అందించే పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకుని అర్హులకు అందాల్సిన పథకాల వివరాలను మై టీడీపీ యాప్‌లో పొందుపరిచారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గూర్చి ప్రజలకు తెలియ జేసారు. ఆగష్టు 15వ తేది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం తప్పక అమలు చేస్తుందని తెలిపారు.గ్రామంలో చదువుకునే విద్యార్థులకు తల్లికి వందనం పథకం దాదాపు వందశాతం లబ్ధి చేకూరిందని ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చే మంచి ప్రభుత్వాన్ని ప్రజలందరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. గూడూరు శాసన సభ్యులు సునీల్ కుమార్ సహకారంతో పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి చొరవతో గ్రామంలో జరిగిన, జరుగుతున్న పలు అభివృద్ధి పనులు గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ముంగర మురళి రెడ్డి, నేదురుమల్లి హరిప్రసాద్ రెడ్డి, నేదురుమల్లి కిరణ్ కుమార్ రెడ్డి, అల్లు జనార్ధన్ రెడ్డి, కొమారి శ్రీనివాసులు, షేక్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పదవ తరగతిలో ప్రగతి సాధించిన విద్యార్థులకు ప్రతిభ పూరిస్కారం



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 20**

తిరుపతిజిల్లా గౌడ్ ఉద్యోగులు సంఘం అధ్యక్షులు దిండుపాటి కుమరస్వామి మరియు తులసిరాం ఆధ్వర్యంలో తిరుపతి శివశక్తి కల్యాణ మండపంలో జరిగిన యస్.యస్.సి, ఇంటర్మీడియట్ పరీక్షలలోప్రగతి సాధించిన విద్యార్థులు కు ప్రతిభా పురస్కారం అందచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు శ్రీ కె.ఇ.ప్రభాకర్ గౌడ్ ను సన్మా నించిన చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం అధ్యక్షులు మద్దిలేటి క్రిష్ణమూర్తి గౌడ్, చిత్తూరు పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్, చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం ఉపాధ్యక్షుడు యాలపల్లి ధీనదయాళగౌడ్, జిల్లా ఈడిగ బిసి సాధికార సమితి సభ్యులు కొత్తపల్లి రెడ్డెప్ప గౌడ్, చిత్తూరు నగర ఈడిగ గౌడ్ సంఘం నాయకులు దాది వేణు గౌడ్, మలిశెట్టీ కోదండ గౌడ్, పూతలపట్టు మండలం గౌడ్ సంఘం నాయకులు తుమ్మల నాగరాజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో ఏపీ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రవినాథ్ తిల్ హరి

**కాణిపాకం జులై 20 స్వర్ణసాగరం**



గణనాథుని సేవలు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్‌తిల్ హరి. కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్ హరి, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికిస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారికి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక, ప్రోటోకాల్ జడ్జి శిరీష, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, టెంపు ల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఐరాల రెవెన్యూ సిబ్బంది, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## మిథున్ రెడ్డిది అక్రమ అరెస్ట్

### - కడిగిన ముత్యంలా బయటకు తిరిగి వస్తారు

శైలజా రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర సీనియర్ మహిళా నాయకురాలు

మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్

ముమ్మాటికి రాజకీయ కుట్రే , కక్ష సాధింపు చర్యే శైలజ చరణ్ రెడ్డి.లేని లిక్కర్ స్కామ్ ను సృష్టించి మిథున్ రెడ్డి ని అరెస్ట్ చేయడం పిరికిపంద చర్యగా భావిస్తున్నాం

అధికారం శాశ్వతం కాదు కూటమి నాయకులు గుర్తుపెట్టుకోవాలి

చర్యకు ప్రతిచర్య తప్పనిసరిగా ఉంటుంది

అరెస్టులు చేసిన కేసులు పెట్టిన భయపడే ప్రసక్తే లేదు



**స్వర్ణసాగరం, ఐరాల, జులై 20**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట పార్లమెంట్ సభ్యులు, ఉమ్మడి అనంతపురం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని లిక్కర్‌స్కాంలో అక్రమంగా అరెస్టు చేశారని, శైలజా చరణ్ రెడ్డి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అభివృద్ధి చేయలేక ఇలా ఏదో ఒక విషయంలో ప్రజల్ని మభ్యపెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ కాలక్షేపాన్ని చేస్తుంది. ఇప్పటికే ఈ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అరాచకాలు, హత్యలు, అరెస్టులుతో ముందుకు సాగుతుంది. అందులో భాగంగానే నేడు మిథున్ రెడ్డిని లిక్కర్ స్కామ్ పేరుతో ఎటువంటి ఆధారాలు లేకపోయినప్పటికీ రాజకీయంగా ఎదుగుతున్నారన్న కుట్రతో కావాలని టిడిపి ప్రభుత్వం కక్ష్య గట్టి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసింది.కూటమి నాయకులు గుర్తుపెట్టుకోవాలి అధికారం శాశ్వతం కాదు చర్యకు ప్రతిచర్య తప్పనిసరిగా ఉంటుంది. ఈరోజు మా నాయకుడిని ఏ విధంగా అయితే మీరు అక్రమంగా అరెస్టు చేశారో దానికి రెండింతలు మీరు మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరిస్తున్నాం అని ఆమె తెలిపారు. మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన రాజకీయంగా ఎంత ఇబ్బంది పెట్టిన తట్టుకొని మా నాయ కుడు కడిగిన ముత్యంలా బయటికి తిరిగి వస్తాడని తెలియజేస్తున్నాం, చంద్రబాబుని పెద్దిరెడ్డి కాలేజీ రోజుల్లో చెంప దెబ్బ కొట్టారని పెద్దిరెడ్డి కుటుంబం మీద కక్ష్య గట్టి అక్రమంగా అరెస్ట్ చేయించాడు, పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక ఇలా అడ్డదారిలో ఇతర పార్టీ నాయకులతో చేతులు కలిపి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయించడం దుర్మార్గమైన, పిరికిపంద చర్యగా భావిస్తున్నాం, వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలం దరూ కూడా గట్టిగానే బుద్ధి చెప్తారని, మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీలు, రాస్తారోఖోలు, సంఘీభావాలు తెలియజేస్తామని హెచ్చరిస్తున్నాం అంతే కాకుండ కూటమి ప్రభుత్వాన్ని సోషల్ మీడియా వేదికగా గట్టిగా ప్రశ్నిస్తామని ఆమె తెలియజేశారు.

## చదువుతోనే పేదరికం నిర్మూలన



**నెల్లూరు స్వర్ణసాగరం జూలై 20**

చదువుతోనేపేదరికం నిర్మూలన సాధ్యమవుతుందని యానాదుల హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్‌ట్రస్ట్ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరులోని జయ భారత్ హాస్పిటల్ ద్వారావిద్యపై అవగాహన కల్పించడంతోపాటు వారి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.గిరిజనులు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు విద్య అవసరమని అందుకోసం ఈ విషయమై గోడ పత్రికలు ఆవిష్కరించినట్లు తెలిపారు. గురుకుల పాఠశాలల్లో గోడపత్రికల ద్వారా చదువుపై అవగాహన కల్పించేందుకు ప్రచారం నిర్వహించాల్సి బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తలపల రమేష్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాచర్ల యాకశిరి వెంకటేశ్వర్లు జాయింట్ డైరెక్టర్ ఆడిటర్ ఈగరామయ్య ట్రస్ట్ సభ్యులు జయభారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురు ప్రసాద్ డిప్యూటీ మేనేజర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగాజిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పదోన్నతి పొందిన తలపల రమేష్ ను డెవలప్మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన గురు ప్రసాద్‌ను పొట్లూరు శ్రీనివాసులను యాకసిరి వెంకటేశ్వర్లనుసంఘ నేతలు శాలువాలతో సత్కరించి అభినందించారు.

## లాల్ నీల్ మైత్రి సదస్సును విజయవంతం చేయండి

### డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్



**కనిగిరి స్వర్ణసాగరం జూలై 20**

లాల్ నీల్ మైత్రి సదస్సును విజయవంతం చేయాలని ప్రకాశంజిల్లా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ కోరారు. కనిగిరిలోని దర్శిచెంచయ్య భవన్ నందు ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు దళిత ప్రజానికం గమనిస్తున్నారని దళితుల ఐక్యత ఆవశ్యకత పై ఆలోచించాలని మేధావులు రాబోయే తరాలకు మార్గాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని నేడు ప్రజలు జీవన పోరాటంలో పడి రాజకీయ చైతన్యాన్ని కోల్పోతున్నారని అన్నారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పొలిటికల్ ఈజ్ మాస్టర్ కి అన్నారు కానీ నేడు దళిత బహుజన ప్రజలు ఆవైపుగా ఆలోచించడంలో విఫలం చెందారని గతంలో ముంతిక మూత ముడ్డికి తాటాకు కట్టే పరిస్థితులు రానున్నట్టు సంకేతాలు కనిపిస్తున్నాయని వీటిని తిప్పి కొట్టాలంటే రాజకీయంగా దళిత బహుజనలో ఎదగాలని అందులో భాగంగానే లాల్ నీల్ మైత్రి సదస్సును ఒంగోలులోని సిపిఐ కార్యాలయం మల్లయ్య లింగం భవన్ నందు ఈనెల 24వ తేదీ గురువారం ఏర్పాటు చేయడం జరిగింది సభాధ్యక్షులు డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవాది సుబ్బారావు, ప్రధాన వక్తలు అబ్దుల్ నూర్ భాషా ( రిటైర్డ్ ప్రొఫెసర్ నాగార్జున యూనివర్సిటీ), జల్లి విల్సన్ మాజీ ఎమ్మెల్సీ, ఉపన్యాసకులు చావలి సుధాకర్ ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు, ముప్పవరపు కిషోర్ న్యాయవాది, పీకే రాజేశ్వరరావు ఆంధ్ర బ్యాంక్ మాజీ మేనేజర్‌లను ఆహ్వానించడం జరుగుతుందని మేధావులు దళిత ప్రజా సంఘాల నాయకులు విచ్చేసి తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చిపై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## మిథున్ అన్న కడిగిన ముత్యంలా బయటకు రావాలని పూజలు చేపించిన శైలజా చరణ్ రెడ్డి

**: స్వర్ణసాగరం ఐరాల, జులై 20**

ఐరాల, జగనన్న కుడి భుజం అయిన మిథున్ కడిగిన ముత్యం లా బయటకు రావాలని పెద్దిరెడ్డి కుటుంబం పైన వైస్సార్సీపీ నాయకుల మరియు కార్యకర్తలపైన ఎలాంటి దుష్ట గ్రహాల కళ్ళు పడకూడదు అని మహంకాళి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చూపించిన శైలజా రెడ్డి.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మెపై
# ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి
## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి స్వర్ణసాగరం జూలై 20**

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మెపై పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కోరారు. కనిగిరి పట్టణంలోని 10వ వార్డులో పారిశుద్ధ్య సమస్యలపై స్థానికుల ఫిర్యాదు మేరకు ఆదివారం మున్సిపల్ చైర్మన్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు గత ఐదు రోజులుగా ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయిందని, డ్రైనేజీ కాలువలను శుభ్రం చేసే వారే లేరని ఫలితంగా దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నామని చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ గత ఐదు రోజులుగా సమస్యలు పరిష్కరించాలని కార్మికులు సమ్మె చేస్తున్నారని, ఫలితంగా వార్డుల్లో పెద్ద ఎత్తున చెత్త పేరుకు పోయిందన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు కూడా సమ్మె ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా చూసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దాసరి మురళి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సైడ్ కాలువలు
## పూడికతీత పనులు బిసర్పంచ్ చంద్రశేఖర్..



**కొడవలూరు, స్వర్ణసాగరం జూలై 20:**

మండలంలోని మిక్కిలింపేట గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి సైడ్ కాలవలు పూడిపోయి అనేక తీవ్ర ఇబ్బందులు గ్రామస్తులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై మిక్కిలింపేట సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్ రెడ్డి, కోడూరు సుధాకర్ రెడ్డి దృష్టి సాదించి స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి తెలియపరచగా వెంటనే సైడ్ కాలువలు పూడికతీత తీసి ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా చూడాలని తెలియపరిచారు. వెంటనే సర్పంచ్ స్పందించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలుతో పాటు గ్రామాలు అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నాయని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కోవూరులో మొట్టమొదటిసారిగా మహిళ ఎమ్మెల్యే వచ్చిన తర్వాత నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. నెల్లూరు జిల్లాలో విపిఆర్ అంటే, మంచి పేరు విపిఆర్ ఫౌండేషన్, క్యాన్సర్ స్క్రీనింగ్, వికలాంగులకు ట్రై సైకిళ్ల, వాటర్ ప్లాంట్లు, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం చేయడం వీపిఆర్‌కె దక్కిందన్నారు. మా గ్రామంలో పూడికతీత పనులు చేయడం వల్ల గ్రామస్తులందరూ ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండవరం బిట్టు 2 చైర్మన్ కోడూరు సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కర్నాటి ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి పి.వేణుగోపాల్, ఉక్కాల నరసింహ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# "క్రీడలతో మానసిక ఉల్లాసం"
## బహుమతి ప్రధానంలో శ్రీహరికోట ప్రసాద్



**ఇందుకూరుపేట స్వర్ణసాగరం జూలై 20**

క్రీడలతో క్రీడాకారులకు మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని మాజీ ఎంపీటీసీ శ్రీహరికోట ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని నరసాపురం ఎం.వి.ఆర్.ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం మార్నింగ్ స్టార్స్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో గెలుపొందిన దినేష్ వారియర్స్ టీం సభ్యులకు మాజీ ఎంపీటీసీ శ్రీహరికోట ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని ఇది నివారించేందుకు వారిని క్రీడల వైపు దృష్టి మళ్లించాలన్నారు. శారీరక దృఢత్వానికి క్రీడలు తోడ్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సురేష్ నరేష్ మరియు క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం



**వెంకటగిరి, స్వర్ణసాగరం జూలై:20**

ఆడికృతిక పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు తిరుపతి జిల్లా బాలయ్య పల్లి మండలం సుబ్రహ్మణ్యం గ్రామంలో శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, గణపతి హెూమం, పాలాభిషేకం వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకుల ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనిస్వామి వారి కళ్యాణాన్ని వీక్షించారు .పల్లకి సేవను వైభవంగా నిర్వ హించారు.స్వామిని మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య ఆలయం చుట్టూ వైభవంగా ఊరేగించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# రాజకీయ నాయకుడే కాదు.. ప్రజా సేవకుడు కూడా
## రాజకీయ ప్రవేశానికి ముందే ఎన్నో సేవా కార్యక్రమాలు
## ఎంతో మంది యువతకు మార్గదర్శకం తిరుమలశెట్టి కోటేశ్వరరావు

**కోట స్వర్ణసాగరం జులై 20**

తిరుమలశెట్టి కోటేశ్వరరావు రాజకీయ నాయకుడే కాదు ప్రజా సేవకుడు కూడా. తిరుమలశెట్టి కోటేశ్వరరావు రాజకీయ రంగ ప్రవేశానికి ముందే ఎన్నో సేవా కార్యక్ర మాలు, ఎంతోమంది అభాగ్యులకు అండగా నిలబడి వారి జీవితాలలో వెలుగులు నింపినటువంటి వ్యక్తి తిరుమలశెట్టి కోటేశ్వరరావు.కోట మండలం శ్యామసుందరపురం కాలనీకి చెందిన ఈయన నిరుపేద కుటుంబానికి చెందినవారు.ఎన్నో కష్టాలు అవరోధాలను ఎదుర్కొని తాను సంపాదించిన దాంట్లోనే పేద ప్రజలకు సహాయం చేయగల నైజం ఉన్న వ్యక్తి తిరుమల శెట్టి కోటేశ్వరరావు. గతంలో ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కోట ఆర్టీసీ బస్టాండ్ నుండి క్రాస్‌రోడ్ వరకు సుమారు ఐదు చలివేంద్రాలు చొప్పున ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందారు. ఎంతోమంది యువతకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు, షటిల్ కిట్లు ఉచితంగా అందజేయడమే కాకుండా పోటీలలో గెలుపొందిన వారికి ప్రోత్సాహ బహుమతులు కూడా అందించి యువతకు ఆదర్శప్రాయుడిగా నిలిచారు.అనేక ఆలయాలకు విరాళాలను అందించి ఆలయాల అభివృద్ధికి సహాయపడ్డారు.అంతేకాకుండా తిరుమలశెట్టి కోటేశ్వరరావు అనేక వ్యాపారాలు చేస్తూ అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించి వారి జీవితాలకు దారి చూపించారు. ఎవరైనా ఆపదలో ఉన్నవారు అన్నా నాకు సహాయం చేయండి అంటే తనకి ఉన్నదానిలో కొంత సహాయం చేసి వారిని ఆదుకునే గొప్ప మనసున్న వ్యక్తి తిరుమలశెట్టి కోటేశ్వరరావు.తదుపరి పలు సేవా సంస్థలలో పనిచేసి అనేక అవార్డులను సొంతం



చేసుకున్నారు. అనంతరం రాజకీయాలలోకి రంగం ప్రవేశం చేసి పలు పదవులను అధిరోహిస్తూ నేడు కోట మండల ప్రధాన కార్యదర్శిగా పదవుని స్వీకరించిన సందర్భంగా రాజకీయాలలోకి రాకముందే పేద ప్రజలకు ఎన్నో సేవలందించిన ప్రజా సేవకుడు తిరుమలశెట్టి కోటేశ్వరరావు రాజకీయ అండతో ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్తారని కోట మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు దేశం పార్టీ కోట మండల ప్రధాన కార్యదర్శిగా పదవి పొందిన ఈ నేపథ్యంలో కోట మండల ప్రజలు తిరుమల శెట్టి



కోటేశ్వరరావుకు అభినందనలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం 9వ జిల్లా మహాసభ

**నెల్లూరు స్వర్ణసాగరం జూలై 20**

పడుగుపాడు పుచ్చలపల్లి సుందరయ్య కళ్యాణ మండపంలో భవన నిర్మాణ కార్మిక సంఘం తొమ్మిదవ జిల్లా మహాసభ నిర్వహించారు ఈ మహాసభలలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికులకు మేము సంక్షేమ బోర్డును పటిష్టపరిచి భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటామని, నారా చంద్ర బాబు నాయుడు లోకేష్ వాగ్దానం ఇచ్చారు పవన్ కళ్యాణ్ కార్మికులను ఎటువంటి కష్టం వచ్చినా ఇబ్బంది కలిగిన మేము ఆదుకుంటామని ఎన్నికల హామీలులో భాగంగా చెప్పినటువంటి మాటలు వాగ్దానాలు విస్మరించారని, సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లైములు పరిష్కరించాలని కార్మికులకు ఇవ్వవలసిన నష్టపరిహారం కార్మికులఖాతాలో జమ చేసి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మహాసభ 28 మందితో నూతన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులుగా ఆర్ శ్రీనివాసులు, అల్లాడి గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నుకోగా టిపి గూడూరు మండలం నుండి మారు బోయిన వెంకట శేషయ్య నూతనంగా జిల్లా కమిటీకి ఎంపిక కావడం జరిగింది. వెంకట శేషయ్య మాట్లాడుతూ తోటపల్లి గూడూరు మండలంలో భవన నిర్మాణ కార్మి కుల సంక్షేమము మరియు అభివృద్ధి కోసం పాటు పడతానని మండలంలో భవన కార్మికులకి ఎలాంటి ఇబ్బందులు భవన నిర్మాణ సమయంలో కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరిగినా తాను ముందుండి వర్కర్ కి న్యాయం జరిగేలాగా కృషి చేస్తానని, భవన నిర్మాణ కార్మికులకు కార్డులు చేయించి త్వరి తగతిన ప్రమాదం సంభవించినప్పుడు ప్రభుత్వం నుండి రావలసిన క్లెయిమ్‌లు వచ్చేలా కృషి



చేస్తానని, బిల్డింగ్ యజమానులతో మాట్లాడి సీఐటీయూ సహకారంతో వారి కుటుంబానికి సహాయం చేసేలా తోడ్పడతారని తెలియజేశారు. ఈ మహా సభలకు టిపి గూడూరు మండల అధ్యక్షులు అన్నం పుట్టయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి మారుబోయిన రాజా మరియు టిపి మండలంలోని భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నాం
## కూటమి అరాచకాలపై కామిరెడ్డి ఆగ్రహం



**పెళ్లకూరు స్వర్ణసాగరం జూలై 20.**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సీయం చంద్రబాబు కక్ష పూరి త రాజకీయాలు చేస్తున్నారని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్, వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని అక్రమంగా ఆరెస్టుచేయడంపై సత్యనారాయణ రెడ్డి మండిపడ్డారు. లిక్కర్ స్కామ్ అనేది వట్టి అభూతకల్పనని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ అధి నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని బలహీనపరిచి నిర్వీర్యం చేయాలన్న కుట్రలతో చంద్రబాబు, లోకేశ్, పవన్ కళ్యాణ్ కలిసి వైఎస్సార్సీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ మిథున్ రెడ్డి చాలా సౌమ్యుడని,ఆయన్ని అరెస్ట్ చేస్తే జగన్ ను దెబ్బతీయొచ్చు అన్న దురాలోచనతో అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఇప్పటి వరకు మద్యం అక్రమ కేసులో అరెస్ట్ చేసిన తమ పార్టీ నేతలపై ఎలాంటి ఆధారాలూ లేవన్నారు. అయినా వారిని అక్రమంగా అరెస్ట్ చేసి జైళ్లలో పెట్టడం కూటమి అరాచకపాలనకు నిదర్శనమన్నారు. ఇవన్నీ మంత్రి లోకేశ్ డైరెక్షన్‌లో జరుగుతున్నయన్నారు. జగనన్న పర్యటనలపై ఎన్ని ఆంక్షలు విధించినా.. ప్రజాప్రభంజనాన్ని కూటమి సర్కారు ఆపలేక పోతోందని పేర్కొన్నారు. అందుకే కుట్రపూరితంగా బలహీనపర్చాలని చూస్తోందని విమర్శించారు. కూటమిపై ప్రజా తిరుగుబాటు మొదలవుతుందని హెచ్చరించారు. అక్రమ అరెస్టులకు తమ పార్టీ నేతలెవరూ భయపడరని స్పష్టం చేశారు. అరెస్టయిన నేతలందరూ కడిగిన ముత్యాల్లా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## కనిగిరిలో నీటి సమస్య రంగంలోకి దిగిన కమిషనర్



**కనిగిరి స్వర్ణసాగరం జూలై 20**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో నీటి సమస్యతో ఇబ్బందులుతో ఎదుర్కొంటున్నామని మున్సిపల్ కమిషనర్ పిల్లి కృష్ణమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.వెంటనే మున్సిపల్ కమిషనర్ స్వయంగా రంగంలోకి దిగి ప్రజలకు నీటిని ట్యాంకర్లను ఏర్పాటు చేయడమే కాకుండా స్వయంగా నీటిని పంపిణీ చేసి ప్రజల ఇబ్బందులను పరిస్కారం చేయడంతో కమిషనర్ ను ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు అప్రజా స్వామికం
## వైకాపా రాష్ట్ర కార్యదర్శి చిందేపల్లి.



**పెళ్లకూరు స్వర్ణసాగరం జూలై 20.**

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందేపల్లి మధుసూదన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎంపీ మిధున్ రెడ్డి అక్రమ అరెస్టు రెడ్ బుక్ పాలనకు పరాకాష్ట పేర్కొన్నారు. ప్రజా సేవకు అంకితమై ప్రజల కోసం కష్టపడి పనిచేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాభిమానాన్ని సంపాదించుకున్న ఎంపీ మిధున్ రెడ్డిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం బాధాకరమైన విషయమని వ్యాఖ్యానించారు. ఇది చాలా అన్యాయంగా రాజకీయ కక్షసాధింపు చర్యగా అభివర్ణిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థపై జరుగుతున్న దాడిగా ఆయన వెల్లడించారు. విపక్ష నేతలను అణచివేసే కుట్రలకు పాలకపక్షం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆయన పేర్కొన్నారు. రాజకీయమంటే ప్రజా సేవ అని, గతంలో రాజకీయం ఉన్నత స్థానంలో ఉంటే కూటమి ప్రభుత్వం ఆదంపాతలానికి తీసుకెళ్లిందని అయన పేర్కొన్నారు. రాజకీయ నాయకుల తీరు భావితరాలకు ఆదర్శంగా ఉండాలని యువత రాజకీయానికి రావడానికి ఆసక్తి చూపి ప్రజా సేవచేయడానికి ముందుకు వచ్చే విధంగా రాజకీయాలు చేయాలని ఆయన పేర్కొన్నారు. అలా కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడం అన్యాయమన్నారు. ఎన్ని కుట్రలు పన్నిన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బలాన్ని, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల ధైర్యాన్ని తక్కువ చేయలేరని ఆయన పేర్కొన్నారు.

## పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత
## కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి



**కనిగిరి స్వర్ణసాగరం జులై 20**

పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యతని సమ్మె సమయంలో ప్రజలు శుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు.పారిశుద్ధ్య కార్మికుల సమ్మెలో ఉండడంతో కనిగిరి రహదారిపై చెత్త పేరుకుపోయింది. పట్టణంలోని పామూరు బస్టాండ్ వద్ద చర్చి సెంటర్లో అపరిశుభ్రంగా ఉండడంతో మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి స్వయంగా రోడ్డు పైకి వచ్చి చెప్తాను శుభ్రం చేయించారు. కాలువలపై పడిన కరెంటు ఇంటర్నెట్ వైర్లను కార్మికులతో కలిసి తొలగించారు.

తొట్టంబేడు మండలంలోని షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో

# ఆడికృతిక సందర్భంగా విశేష పూజలు

**స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి**

తొట్టంబేడు చెన్నై రోడ్డులో వెలసియున్న శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఆడికృతిక సందర్భంగా విశేష అభిషేకాలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి పాలు, పెరుగు, తేనె, పన్నీరు, గంధం వంటి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి ధూప, దీప,నైవేద్యాలు సమర్పించారు. భక్తులు తలనీలాలు సమర్పించి మ్రొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు మహేష్ శర్మ మాట్లాడుతూ తారకాసురుడు బ్రహ్మ నుండి వరం పొంది, శివపుత్రుడి చేతిలో తప్ప మరెవ్వరి చేతిలో మరణించకూడదని వరం పొంది దేవతలను ఇబ్బందులకు గురి చేస్తుంటాడు. దీంతో దేవతలు శివుని ప్రార్థిస్తారు. సుబ్రహ్మణ్యస్వామి జననం సమయంలో శివుడి తేజస్సు అమ్మవారి గర్భం ధరిస్తే భరించడం కష్టతరమవుతుందని ఉద్దేశంతో శివుడి తేజస్సు గంగా నదిలో పడుతుంది. గంగమ్మ దానిని భరించలేక, ఆ తేజస్సుని శరవణం (కంకుల పొద) లో వదిలివేస్తుంది. అక్కడ ఆ తేజస్సు





నుండి ఆరు ముఖాలు, పన్నెండు చేతులు కలిగిన ఒక బాలుడు జన్మిస్తాడు. ఆ బాలుడే సుబ్రహ్మణ్య స్వామి. అతనిని కృత్తికా స్త్రీలు పెంచి పెద్ద చేస్తారు. అందుకే అతనికి కార్తికేయుడు అనే పేరు వచ్చిందని తెలిపారు. ఆడి నెలలో వచ్చే కృత్తికను విశేషంగా జరుపుకుంటారని వెల్లడించారు. భక్తుడు జగదీష్ మాట్లాడుతూ ఆడికృత్తిక సందర్భంగా ఆలయంలో ఉదయం నుండే విశేష పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాయంకాలం ఉభయ దాతల ద్వారా ప్రత్యేక నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ఈ ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, భక్తులు కావడిలతో మొక్కులు, తలనీలాలు సమర్పించుకుంటున్నారని తెలియ జేశారు.

# విజ్ఞానగిరిపై మార్మోగిన కుమారస్వామి నామస్మరణ

## భక్త జనసంద్రమైన శ్రీకాళహస్తి



**స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి,**

**"హరోం హర... హరోం హర" అంటూ కుమారస్వామి నామ స్మరణ... పసుపు పచ్చని దుస్తులు ధరించి కావళ్లు భుజాన పెట్టుకుని విజ్ఞానగిరికి వరుసలు... నారద పుష్కరిణి వద్ద తల నీలాల సమర్పణ... ఎటు చూసినా భక్తజనమే. విజ్ఞానగిరి కుమారస్వామి నామస్మరణతో మార్మోగింది. ఆడికృత్తిక సందర్భంగా శ్రీకాళహస్తి భక్తజనసంద్రమైంది.**

శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో ఆడికృత్తిక వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ పండితులు వివిధ రకాల పూజలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆడికృత్తికను పురస్కరించుకుని విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రహ్మణ్యంస్వామిని దర్శించుకోవడానికి శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కేవీబీపురం, రేణిగుంట, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాళెం తదితర మండలాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు కావళ్లు మోస్తూ విజ్ఞానగిరికి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు విజ్ఞానగిరి భక్తులతో కిటకిటలాడింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తొక్కిసలాట జరగకుండా శ్రీకాళహస్తీశ్వర ఆలయం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆర్టీసీ బస్టాండు వైపు నుంచి విజ్ఞానగిరి పైకి అనుమతించారు. స్వామి వారిని దర్శించుకున్న తరువాత వేరే మార్గం ద్వారా భక్తులను కిందకు పంపుతూ వచ్చారు. ఇలా చేయడం వలన భక్తుల మధ్య తొక్కిసలాట జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ప్రముఖుల కోసం ప్రత్యేక క్యూలైను ఏర్పాటు చేశారు.

**నారద పుష్కరిణి వద్ద తలనీలాల సమర్పణ**

ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని వేలాది మంది భక్తులు విజ్ఞానగిరికి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. వీరిలో చాలా మంది నారద పుష్కరిణి వద్ద తల నీలాలు సమర్పించారు. తల నీలాల సమర్పణ కోసం నారద పుష్కరిణి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తల నీలాలు సమర్పించిన భక్తులు స్నానం చేయడానికి స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు. మహిళా భక్తులు స్నానం చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తలనీలాలు సమర్పించే చోట అధిక సొమ్ము వసూలు చేయకుండా నిఘా ఉంచారు.

**ప్రత్యేక బందోబస్తు.. ట్రాఫిక్ మళ్లింపు**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల మధ్య తొక్కిసలాట జరగకుండా క్యూలైన్లను పర్యవేక్షించారు. దొంగతనాలు జరగకుండా ప్రత్యేక బృందాలచే నిఘా ఏర్పాటు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇక భక్తుల రద్దీ అధికంగా ఉన్నందున ట్రాపిక్ మళ్లించారు. ఏపీసీడ్స్ నుంచి ఇతర డిపోల బస్సులను బైపాస్ గుండా మళ్లించారు. శ్రీకాళహస్తి డిపో బస్సులను వెంకటగిరి బస్టాండు వరకు అనుమతించారు. ఇక సూపర్ బజారు కూడలి వైపు నుంచి వచ్చే కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలను నగరివీధి, ముత్యాలమ్మగుడివీధి గుండా మళ్లించారు. ఇక ఆర్టీసీ బస్టాండు వైపు నుంచి వచ్చే వాహనాలరు ఫైర్ స్టేషన్ వైపు మళ్లించారు. అటు వైపు నుంచి వచ్చే వాహనాలను వెనక్కు మళ్లించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ బందోబస్తు ఏర్పాట్లను శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహమూర్తి, ఒకటవ పట్టణ సీఐ గోపి, 2వ పట్టణ సీఐ నాగార్జునరెడ్డి, బుచ్చినాయుడు కండ్రిగ సీఐ తిమ్మయ్య ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేశారు.

**ప్రముఖుల దర్శనం**

ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, ముక్కంటి ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నేతలు, పట్టణ ప్రముఖులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# మద్యం కేసులో వ్యక్తి అరెస్ట్



**స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి జూలై 20:-**

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి లో ఈరోజు చప్పిడిపల్లి క్రాస్ నందు వాహనాలు తనిఖీ చేయుచుండగా అక్కడ వాహనాల తనిఖీలు భాగంగా ఒక వ్యక్తి టూ వీలర్ లో తెల్లటి బ్యాగ్ ను తీసుకొని వస్తూ ఉంటే మాకు కొద్ది దూరంలో టూ వీలర్ ఆపి తిరిగి వెనక్కి వెళ్తూ ఉండగా నేను నా సిబ్బంది అతనిని పట్టుకొని టు వీలర్‌లో తీసుకొని వస్తున్న బ్యాగులో ఏముంది అని అడగ్గా తడబడుతూ ఉండగా బ్యాగ్‌ను చెక్ చేయగా అందులో కర్ణాటక మద్యం ప్యాకెట్లు 190 90 ఎం.ఎల్ ఉన్నాయి మరియు అతని పేరు హలీం భాష నెల్లిపట్ల గ్రామం అని చెప్పినాడు. ఇతనిపై కేసు నమోదు చేసి టూవీలర్ మరియు మందును స్వాధీనం చేసుకున్నాము అని తెలీజశారు.

## ఎంపీ మిధున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండించిన

### - వైఎస్ఆర్సిపి నేత ఆనగంటి హరికృష్ణ



**స్వర్ణసాగరం, తిరుపతి (శ్రీ రంగరాజపురం) : (జూలై 20)**

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన సందర్భంగా వైఎస్ ఆర్సిపి నేత ఆనగంటి హరికృష్ణ ఖండించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన తిరుపతి లో వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి మాట్లాడారు. ఎంపీ పై అక్రమంగా పెట్టిన కేసులో నిర్దోషిగా బయటపడతారని తెలిపారు. ఈయన వెంట పేట ధనుంజయ రెడ్డి, భీమశంకర్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసన



**స్వర్ణసాగరం, ఐరాల, జులై 20:**

ఐరాల మండలం,రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ ఐరాల మండల వైఎస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఐరాల వారపు సంత వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అమలు కాలేదని రెడ్ బుక్కు రాజ్యాంగం అమలవుతుందని తెలిపారు, మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసన తెలిపిన ఐరాల వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజల పక్షాన నిలిచిన వారిని కుటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు, ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వ్యక్తిపై దాడి కేసు నమోదు

**పెళ్లకూరు స్వర్ణసాగరం జూలై 20.**

మండలంలోని నెల్లబల్లి గ్రామం దళిత కాలనీకి చెందిన పుల్లూరు బాలకృష్ణ అనే వ్యక్తిని అదే ప్రాంతానికి చెందిన కొందరు దాడి చేయడంతో తలపై రక్త గాయాలైనాయి. ఈ మేరకు బాధితులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్థానిక ఎస్సై నాగరాజు కథనం మేరకు గ్రామానికి చెందిన తిరుపాలు, మురుగమ్మ, చలపతి, లోకేష్, పాండురంగయ్య, ఝాన్సీ అను వాళ్లు అదే ప్రాంతానికి చెందిన బాలకృష్ణ పై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో బాలకృష్ణ తలపై తీవ్ర గాయాలైనాయి. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్ మంజూరు చేయండి

### టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య విజ్ఞప్తి



**పెళ్లకూరు స్వర్ణసాగరం జూలై 20.**

మండల కేంద్రమైన పెళ్ళకూరులో ప్రభుత్వ గురుకుల పాఠశాల, ప్రభుత్వ మోడల్ స్కూల్ ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవిని కలిసి టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాయుడుపేట ఏఎంసి ప్రాంగణంలో జరిగిన సమావేశంలో మంత్రి అన్నపూర్ణ దేవిని కలిసి విన్నవించారు. ఎన్నో దశాబ్దాలుగా మండల కేంద్రమైన పెళ్ళకూరులో గురుకుల పాఠశాల, కళాశాల, మోడల్ స్కూల్ లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు విన్నవించారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నప్పటికీ పెళ్ళకూరులో మాత్రం కళాశాల గురుకుల పాఠశాల వసతులు లేక ఈ ప్రాంతంలోని విద్యార్థులు పట్టణాలకు వలస వెళుతున్నట్లు వాపోయారు. అలాగే మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, పోలీస్ క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకున్నాయని నూతన భవన నిర్మాణాల కోసం నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా మండల కేంద్రమైన పెళ్ళకూరులో స్మశాన రోడ్లు లేక గ్రామస్తులు అత్యవసర సమయంలో అనేక కష్టాలు ఎదుర్కొంటున్నట్లు స్మశాన రోడ్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఆయన వెంట సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ ఉన్నారు.

# భక్తులకు స్కౌట్స్, గైడ్స్ సేవలు



**స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి:**

అడికృత్తిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీకాళహస్తిలోని విజ్ఞానగిరిపై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి ఆలయానికి విశేషంగా తరలివచిన వచ్చిన భక్తులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌కి చెందిన 100 మంది విద్యార్థులు సేవలు అందించారు. జిలా కార్యాలయ కమీషనర్ టి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు తాగునీరు అందించడం, క్యూ లైన్లు క్రమబద్దీకరించడం వంటి సేవలు అందించారు. జిల్లా ట్రైనింగ్ కమిషనర్ సావిత్రి, జిల్లా యువజన చైర్మన్ షేక్ అజారుద్దీన్, స్కౌట్స్ మాస్టర్లు సుబ్రహ్మణ్యం, మణికంఠ, విద్యాసాగర్, మహేంద్ర, గైడ్ కెప్టెన్ సరిత, పిడి పద్మావతి. తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జల వాలీబాల్ టోర్నీ విజేత కొనేపల్లి




**స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి**

స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో రెండు రోజులపాటు సాగిన బొజ్జల వాలీబాల్ టోర్నీ విజేతగా కోనేపల్లి జట్టు నిలిచింది. ఆదివారం విజేతలకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ కప్పును, ప్రైజ్ మనీని అందజేశారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించేందుకు సుధీర్ రెడ్డి మంచి ప్రయత్నం చేస్తున్నారని బృందమ్మ కొనియాడారు. ప్రతిభ క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడంలో బొజ్జల కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని హామీ ఇచ్చారు. అనం తరం విజేతకు రూ. 20 వేలు, రన్నరప్‌కు రూ. 15 వేలు, 3, 4 స్థానాల్లో నిలిచిన జట్లకు చెరో రూ.5 వేలు చొప్పున ప్రైజ్ మనీ అందించారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మిథున్ రెడ్డి అరెస్టుపై హర్షం

**స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి**



మద్యం కుంభకోణంలో ఎంపి మిథున్ రెడ్డిని అరెస్టు చేయడంపై టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. దీంతో పుంగనూరు ఊపిరి తీసుకుందని అన్నారు. చంద్రబాబు అరెస్టు అంశాన్ని లోక్‌సభలో ప్రస్తావిం చిన బిసి నాయకుడు, నాటియువ ఎంపి రామ్మోహన్ నాయుడును అసభ్య పదజాలంతో దూషించిన మిథున్ రెడ్డి అహంకార ధోరణికి నొచ్చుకున్న కోట్లాది మంది బిసిల హృదయాలు మిథున్ అరెస్టుతో సంతోషపడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణంలో దోచుకున్న డబ్బును గత ఎన్నికలలో విచ్చలవిడిగా ఖర్చు చేయడంలో మిథున్ రెడ్డి పాత్ర అత్యంత కీలకపాత్ర అని ఆరోపించారు. టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతి నాయు డు, డా.జి.దశరధాచారి, తదితరులు పాల్గొన్నారు.

# కడుపునొప్పి తాళలేక..

## వివాహిత ఆత్మహత్య

**స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి**

కడుపునొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన ఆదివారం శ్రీకాళహస్తి పట్టణ శివారు ప్రాంతమైన రాజీవ్ నగర్‌లో చోటుచేసుకుంది. చంద్రయ్య, శ్రావణి దంపతులు గత కొంతకాలంగా రాజీవ్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి తొమ్మిదేళ్ల కిందట వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. చంద్రయ్య తిరుమలలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్నారు. శ్రావణి కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతుంది. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదీన జుట్టుకు వేసుకునే రంగు(వాస్మాల్-33) తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. ఆదివారం తిరుపతి రుయాలో శ్రావణి(28) చికిత్స పొందుతూ మృతి చెందింది. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ‘భళ్లాలదేవ’ నేనే చేయాల్సింది.. అందుకే ఆ పాత్ర వద్దనుకున్నా: జయసుధ తనయుడు

హైదరాబాద్: సినీ ప్రేక్షకులను విశేషంగా అలరించిన చిత్రాల్లో ‘బాహుబలి’ ఒకటి. ప్రభాస్, రానా, అనుష్క, రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్ కీలక పాత్రల్లో రూపొందిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఎస్.ఎస్.రాజమౌళి విజువల్ వండర్‌గానూ ప్రశంసలు అందుకుంది. ఇందులో ప్రతినాయకుడు భళ్లాలదేవుడి పాత్రలో రానా నటించి మెప్పించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ పాత్ర కోసం నటి జయసుధ తనయుడు నిహార్ కపూర్‌ను కూడా చిత్ర బృందం ఎంపిక చేసిందట. రెండు, మూడు వారాల పాటు ‘బాహుబలి’ మూవీ కోసం శిక్షణ తరగతులకు కూడా హాజరైనట్లు నిహార్ తాజా ఇంటర్వ్యూలో పంచుకున్నారు. “మొదట భళ్లాల దేవుడి పాత్రను రానానే చేయాల్సింది. ఆయన డేట్స్ కుదరకపోవడం వల్ల నన్ను సంప్రదించారు. నేను ఓకే చెప్పాను. దాదాపు నాలుగు వారాలు ట్రైనింగ్ సెషన్స్‌లోనూ పాల్గొన్నా. ఆ తర్వాత ‘ఈ పాత్ర రానా చేస్తానని చెప్పారు. మీరు కాలకేయ పాత్ర చేస్తారా’ అని చిత్ర బృందం అడిగింది. నేను ఆలోచనలో పడ్డా. కాలకేయుడి పాత్రకు సంబంధించిన ఒక క్యారికేచర్ చూపించారు. పాత్ర డిజైనింగ్ ఇలా ఉంటుందని వివరించారు. ఎక్కువగా ప్రొస్థటిక్ మేకప్ వేశారు. ఇదే విషయాన్ని అమ్మ వద్ద ప్రస్తావిస్తే, ‘నీ మొదటి సినిమా ఫేస్ కూడా సరిగా కనిపించటం లేదు. బాడీ కూడా కవర్ అయిపోతోంది. ప్రేక్షకులు గుర్తించరు’ అని సలహా ఇచ్చారు. దాంతో చేయనని చెప్పా. ఆ పాత్రను నటుడు ప్రభాకర్ చేశారు. క్యారికేచర్‌తో పోలిస్తే, తెరపై ఆ పాత్ర పూర్తిగా మారిపోయింది. ఇది చిన్న విషయం కాకపోయినా ఆ పాత్ర చేయనందుకు నేనేమీ బాధపడలేదు. మొదటి నుంచి దర్శకుడు రాజమౌళినే అన్ని విషయాలు నాతో నేరుగా మాట్లాడారు. ఆ తర్వాత సరదాగా రమ్మని షూటింగ్‌కు రమ్మని పిలిస్తే, రెండుసార్లు వెళ్లాను” అని నిహార్ వివరించారు. ‘బాహుబలి’ విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మూవీ రెండు భాగాలను కలిపి ‘బాహుబలి: ది ఎపిక్’ పేరుతో ఒకే సినిమాగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. అక్టోబరు 31న ‘బాహుబలి: ది ఎపిక్’ను విడుదల చేయనున్నారు.

# కనీసం వాటర్ బాటిల్ పట్టుకెళ్లనివ్వండి



ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో థియేటర్ల పరిస్థితి దారుణంగా ఉంది. ఎంతో బాగుందనే టాక్ వస్తే తప్పితే కొత్త సినిమా చూసేందుకు జనాలు థియేటర్లకు వెళ్లట్లేదు. అయితే ఇలా జరగడానికి మరో కారణం కూడా ఉంది. ఇప్పుడు టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్‌కి అలాంటి అనుభవమే ఎదురైంది. ఈ మేరకు ట్వీట్ చేయడంతో సదరు విషయం కాస్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మిగతా చోట్ల ఏమో గానీ తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు చాలా థియేటర్లలో పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ రేట్లు కళ్లు చెదిరేలా ఉంటాయి. తాజాగా ఓ సినిమా చూసేందుకు థియేటర్‌కి వెళ్లిన నిఖిల్ కూడా తినుబండరాల ధరలు చూసి షాకయ్యాడు. తను కొన్న టికెట్ రేటు కంటే వీటికే ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వచ్చిందని ట్విటర్‌లో చెప్పుకొచ్చాడు. కనీసం వాటర్ బాటిల్ పట్టుకుని వెళ్లేందుకైనా అనుమతించాలని రిక్వెస్ట్ చేశాడు. ఈ విషయంలో డిస్ట్రిబ్యూషన్ సర్కిల్ కాస్త దృష్టి పెడితే బాగుంటుందని, అప్పుడే జనాలు థియేటర్లకు వస్తారని అన్నాడు. కొన్నిరోజుల ముందు నిర్మాత నాగవంశీ కూడా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఇదే విషయమై తన అనుభవాన్ని బయటపెట్టారు. తలో రెండు పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ ఏకంగా రూ.1000కి పైనే అయ్యాయని అన్నారు. దీంతో ఇప్పుడీ విషయం మరోసారి చర్చనీయాంశమైంది. ప్రస్తుతం టాలీవుడ్ నిర్మాతలు.. జనాలు థియేటర్లకు రావట్లేదని తెగ బాధపడిపోతున్నారు. అయితే కంటెంట్ విషయంలో దృష్టి పెట్టడంతో పాటు వీటి రేట్లు కూడా అందుబాటులో ఉంటేనే జనాలు కాస్తోకూస్తో రావడానికి ఆసక్తి చూపిస్తారు. లేదంటే మాత్రం పూర్తిగా ఓటీటీలకు అలవాటు పడిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.



# రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయల బహుమతి

గోల్డెన్ గ్లోబ్ అవార్డు విన్నర్ తెలంగాణ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయల నగదు బహుమతిని ప్రకటించింది. హైదరాబాద్ బోనాల పండుగ సందర్భంగా ఈ ప్రకటనను విడుదల చేసింది. ‘నాటు నాటు’ పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన అనంతరం ఈ పాట పాడిన రాహుల్ సిప్లిగంజ్‌పై పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. తాజాగా అతడు తెలంగాణ పాటలను ప్రోత్సహిస్తున్న సందర్భంగా ఈ నగదుని ప్రకటించింది ప్రభుత్వం.



# రావణుడిగా మా నాన్నను తప్ప ఎవరినీ ఊహించుకోలేను

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప అని అందరికీ తెలుసు. ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్ వంటి భారీ తారాగణంతో ఈ సినిమా తీశాడు. అందులో తనే కన్నప్ప పాత్రను పోషించాడు. మహాభారత్ సీరియల్ డైరెక్ట్ చేసిన ముకేశ్ కుమార్ ఈ చిత్రాన్ని అందంగా తెరకెక్కించాడు. జూన్ 27న విడుదలైన ఈ మూవీకి పాజిటివ్ రెస్పాన్స్ లభించింది. ఇటీవల రాష్ట్రపతి భవన్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. అయితే విష్ణు.. కన్నప్ప కంటే ముందు రామాయణాన్ని వెండితెరపై ఆవిష్కరించాలని ప్రయత్నించాడట! తాజాగా ఓ ఇంటర్వ్యూలో విష్ణు మంచు మాట్లాడుతూ.. రావణుడి పుట్టుక నుంచి చావు వరకు ఏమేం జరిగిందనే కథంతా నా దగ్గరుంది. దీనిపై సినిమా తీయాలని నేను గతంలోనే అనుకు న్నాను. ఈ ప్రాజెక్టులో సూర్య రాముడిగా నటిస్తే బాగుంటుందను కున్నాను. ఇదే విషయం గురించి మాట్లాడేందుకు 2009లో సూర్యను కూడా సంప్రదించాను. రాఘవేంద్రరావును డైరెక్టర్‌గా అనుకున్నాను. అయితే రాఘవేంద్రరావుకు నేను హనుమంతుడి రోల్ చేయడం ఇష్టం లేదు. ఇంద్రజిత్తుడి పాత్ర చేస్తే బాగుంటుందన్నారు. రావణుడి పాత్ర మా నాన్న పోషించాల్సింది. స్క్రిప్టు.. డైలాగులు అన్నీ పూర్తయ్యాయి, కానీ బడ్జెట్ సమస్య వల్ల సినిమా పట్టాలెక్కలేదు. భవిష్యత్తులో రామాయణ మూవీ చేస్తానో, లేదో కూడా తెలీదు! ఒకవేళ చేయాల్సి వస్తే మాత్రం రాముడిగా మళ్లీ సూర్యనే ఎంపిక చేసుకుంటాను. సీతగా ఆలియాభట్‌ను సెలక్ట్ చేస్తాను. రావణుడిగా మా నాన్నను కాకుండా ఎవరినీ ఊహించుకోలేను. హనుమంతుడి పాత్ర నేనే చేస్తాను. ఇంద్రజిత్తుగా సూర్య సోదరుడు కార్తీ, లక్ష్మణుడిగా కళ్యాణ్ రామ్, జటాయువుగా సత్యరాజ్ చేస్తే బాగుంటుంది అని విష్ణు చెప్పుకొచ్చాడు.

**భారీ బడ్జెట్‌తో బాలీవుడ్‌లో రామాయణ**

ప్రస్తుతం బాలీవుడ్‌లో రామాయణ సినిమా తెరకెక్కుతోంది. నితేశ్ తివారి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా నటిస్తున్నారు. యష్ రావణుడిగా కనిపించనున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ కోసం దాదాపు రూ.4000 కోట్లు ఖర్చు చేస్తున్నారు. దీంతో భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన చిత్రంగా రామాయణ నిలిచింది. ఈ మూవీ మొదటి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి రిలీజ్ చేయనున్నారు.



# పవన్ సినిమాలో రాశీ ఖన్నా?

టాలీవుడ్‌లో దశాబ్దకాలంగా తనదైన ముద్ర వేసుకున్న కథానాయిక రాశీ ఖన్నాకు ఎట్టకేలకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటించే అవకాశం దక్కించుకుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమాలో ఇప్పటికే శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా.. మరో కథానాయికగా రాశీ ఖన్నా ఎంపికైనట్లు సమాచారం. అయితే ఇప్పటికే రాశీ షూటింగ్ సెట్‌లో అడుగు పెట్టి, పవన్ కళ్యాణ్‌తో కలిసి కీలక సన్నివేశాల్లో పాల్గొంటున్నారని సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ‘గబ్బర్ సింగ్’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్ కళ్యాణ్–హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ‘ఉస్తాద్ భగత్ సింగ్’పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.